# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 11, డిసెంబర్ 2024 16 పేజీలు


## నెలాఖరులోగా 2022-23 టెండర్ ధాన్యాన్ని బిడ్డర్‌కు అప్పగించాలి



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: డిసెంబర్ 31లోగా రబీ 2022-23 సీజన్‌కు సంబంధించి పెండింగ్ టెండర్ ధాన్యాన్ని తప్పనిసరిగా బిడ్డరుకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు.



కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక పథకం

రాష్ట్రంలో పది మున్సిపాలిటీలు ఎంపిక

జగిత్యాల మున్సిపాలిటీ ఎంపికైన వైనం

త్వరలో జగిత్యాల పట్టణం సర్వే

చేయనున్న సర్వే ఆఫ్ ఇండియా అధికారులు

ఇంటింటా డ్రోన్లతో చిత్రీకరణ

2 లో..

# భూ రక్షణకే రక్ష

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త: భూములు అక్రమనలకు గురి కాకుండా కేంద్ర ప్రభుత్వం నక్ష అనే కార్యక్రమం ఏర్పాటు చేయడంతో త్వరలో సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో జగిత్యాల పట్టణాన్ని సర్వే చేయనున్నారు. భూముల హద్దులు నిర్ణయించి రికార్డులలో నమోదు చేయనున్నారు. నక్షాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉంటాయి. ఏదైనా భూములకు సంబంధించి నక్షా ఏర్పాటు చేస్తారు. గ్రామీణ ప్రాంతాల మాదిరిగానే పట్టణా ల్లోని భూముల లెక్కలు పక్కాగా ఉండాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం నక్షా అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. సాగు భూములకు మాత్రమే ఉండే నక్షా పటాలను పట్టణాల్లో సైతం రూపక ల్పన చేయాలని ఇటీవల ఆదేశాలు జారీ చేసింది.

## జిల్లా వైద్య శాఖ అధికారి ఆసుపత్రులలో

# తనిఖీలు



2 లో..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి (డియంఅండ్‌హెచ్‌వో) డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో చందు వారి వైద్య బృందం హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలోని చెల్పూర్, వావిలాల, జమ్మికుంట, ఇల్లందకుంట ఆరోగ్య కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌వో అన్ని ప్రాథమిక ఆసుపత్రులలో ఎన్‌సిడి క్లీనిక్స్‌ను పగడ్బందీగా నిర్వహించాలని, అందులో ఎన్‌సిడి పరీక్షలు, హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ వంటి పరీక్షలు నిర్వహించాలని వైద్యులకు సూచించారు.

2 లో..



## 12 లోపు పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలను సమర్పించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం గుర్తించిన పోలింగ్ కేంద్రాల పై ఉన్న అభ్యంతరాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డిసెంబర్ 12 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

డిసెంబర్ 17న తుది పోలింగ్ కేంద్రాల ప్రచురణ

## పోలీసు డ్యూటీ సవాళ్లతో కూడినది



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ఇతర శాఖల విధులతో పోలీస్తే పోలీసు డ్యూటీ సవాళ్లతో కూడదని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు.

క్రమశిక్షణ, నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

# భూ రక్షణకే రక్ష

మొదటి పేజి తురువాయి..

రాష్ట్రవ్యాప్తంగా 10 పురపాలక సంఘాలకు ఈ ఉత్తర్వులు రాగా.. పైలెట్ ప్రాజెక్టు కింద జగిత్యా లసైతం ఎంపికైంది. సర్వే ఆఫ్ ఇండియా, మున్సిపా లిటీ, భూ కొలతలు, దస్త్రాల నిర్వహణ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. నక్షాతో భూములకు రక్ష ణజగిత్యాల జిల్లా కేంద్రంగా ఆవిర్భవించింది. చుట్టూ ఆరు కిలోమీటర్లకు విస్తరించింది. పలు గ్రామాలు సైతం పట్టణంలో విలీనమయ్యాయి. సిటీ వేగంగా విస్తరిస్తున్న క్రమంలో భూముల ఆక్రమణలు సైతం విపరీతంగా పెరిగిపోతున్నాయి. డబుల్ రిజిస్ట్రేష న్లతో ఎక్కడికక్కడ కబ్జాలకు గురవుతున్నాయి. అమా యకులు నిండా మునుగుతున్నారు. అక్రమార్కు లకు అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశంతో భూముల ర క్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నక్షా ఏర్పాటు చేస్తున్నారు. నక్షా ద్వారా సమగ్ర సర్వే చేపట్టి భూములకు రక్షణ కల్పించను న్నారు. సొంత భూములతో పాటు, ప్రభుత్వ స్థలా ల పరిరక్షణకు ఉపయోగకరంగా మారుతుంది. జగిత్యాల మున్సిపాలిటీలో 48 వార్డులు... లక్షకు పైగా జనాభా జిల్లాకేంద్రం, అతిపెద్ద మున్సిపాలిటీ కావడంతో జగిత్యాల నక్షాతో కూడిన పట్టణంగా ఏర్పాటు కానుంది. ఈ నక్షా ఏర్పాటు చేయడం ద్వారా విలువైన భూములు కబ్జాకు గురికాకుండా ఉండే అవకాశం ఏర్పడుతుంది. మున్సిపాలిటీలో లక్షకు పైగా జనాభా ఉండగా, దాదాపు 35 వేల గృహాలు ఉన్నాయి. 48 వార్డులున్నాయి. వీటన్నింటిని డ్రోన్ల ద్వారా చిత్రీకరించి పట్టణ మ్యాప్ రూపొందిం చి నక్షాను ఏర్పాటు చేయనున్నారు. జగిత్యాల పట్టణ వ్యా విస్తరిస్తున్న పట్టణం జగిత్యాల జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. నక్షాకోసం ల్యాండ్ రెవెన్యూ, మున్సిపల్ అధి కారులు కోరుట్ల, జగిత్యాల పట్టణాలను ప్రతిపాదించారు. పైలెట్ ప్రాజెక్ట్ కిం దజగిత్యాల ఎంపిక కావడంతో ఎంతో మేలు జరుగనుంది. ఆక్రమణలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది. భూముల లెక్కలు పక్కాగా ఉండేందుకు ఈ నక్షాలు ఆధారం డ్రోన్లతో చిత్రీకర ణఈ నక్ష ద్వారా జగిత్యాల



మున్సిపాలిటీలో మొత్తం భవనాలను డ్రోన్లతో చిత్రీకరించనున్నారు. వీటి సహాయంగానే జిల్లా కేంద్రంలోని ప్రతి భవనం, ఆస్తులను కొలతలు చేయడంతో పాటు, వాటి సరిహద్దులకు బౌండరీలు ఏర్పాటు చేసి ఆన్లైన్లో పొందుపర్చుతారు. ప్రతి ఒక్క ఆస్తిని అక్షాంశాలు, రేఖాంశాలతో హద్దులను గుర్తించి వాటికి ప్రాపర్టీ కార్డులు సైతం అందించనున్నారు. వీటితో పాటు, ప్రభుత్వ స్థలాలైన చెరువులు, కుంటలు ,దేవాలయాలకు సం బంధించిన భూములను నక్షలో రికార్డు చేయనున్నారు ఈ నక్ష వల్ల ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా ఎంతగానో ఉపయోగపడుతుంద. జగిత్యాల మున్సిపాలిటిలో ఇటీవల విలీనమైన గ్రామాల్లోని భ వనాలను సైతం ఇందులోనే చేర్చుతారు. నక్షా సర్వేలో ప్రభుత్వ స్థలాలు, మురుగు నీటి నాలాలు, చెత్త డంపింగ్ యార్డు ప్రదేశా లు, నీటి వనరుల కొలతలు పక్కాగా ఉం డనున్నాయి. పట్టణంలోని ప్రభుత్వ స్థలా లను గుర్తించి, కబ్జాకు గురైతే చర్యలు తీసు కునే అవకాశం ఉంటుంది.ప్రభుత్వ ,ప్రైవేటు భూములు పూర్తిస్థాయిలో సర్వే చేస్తాం పది రోజుల తర్వాత నక్ష సర్వే ప్రారంభిస్తాం.. వెంకట్ రెడ్డి జిల్లా భూ కొలతలశాఖ ఏడీ, జగిత్యాల జిల్లాప్రణాళిక హాలో రూపొందించడం జరుగుతుందని జగిత్యాలలో నక్ష ఏర్పా టుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని పది రోజుల తర్వాత కలెక్టర్ అనుమతి రాగానే సర్వే ఆఫ్ ఇండియా భూ కొలతల శాఖ మున్సిపల్ రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ ప్రైవేటు భూములు సర్వే చేపట్టడం జరుగుతుందని , సర్వే పూర్తి కావడానికి నాలుగు నెలల సమయం ఉంటుందని పూర్తిస్థాయిలో భూ సంబంధిత వివరాలు రికార్డులలో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# జిల్లా వైద్య శాఖ అధికారి ఆసుపత్రులలో తనిఖీలు



మొదటి పేజి తురువాయి..

రెండోవ అంశంగా లెప్రసి సర్వేను ఆశ కార్యకర్తలు ప్రతి గ్రామంలో విధిగా నిర్వహించి, ప్రాథమిక దశలో దానిని గుర్తించాలని డిఎంఆండ్‌హెచ్‌వో వెంకటరమణ వైద్యులను ఆదేశించారు. వీటితో పాటు గానే, టిబి, నిక్షయ్ శివిర్ 100 రోజుల ప్రణాళికలో చేయవల్సిన కార్యక్రమాలను డిఎంఆండ్‌హెచ్‌వో సూచించారు. గ్రామాలలో ముఖ్య వ్యక్తులైన ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల అధ్యక్షులు, యువజన సంఘాల అధ్యక్షులు, కులసంఘాల అధ్యక్షులు, ఇంక స్వచ ్ఛంద సంఘాల కార్యకర్తలతో పాటు అంగన్వాడీ, ఆశ, ఏఎన్ఎం, ఎంఎల్ఎఫ్‌పి లాంటి అందరిని ప్రత్యేక్షంగా కలిసి, గ్రామాలలో కమ్యూనిటీ సమావేశాలు నిర్వహించాలని డిఎంఆండ్ హెచ్‌వో సూచించారు. టిబి పేషంట్స్ వారి కుటుంబ సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేసుకుని, వారికి అందుతున్న టిబి మందులు, టిబిటి మందులు, టిబిటి ఆర్థిక సహాయం గురించి విషయాలు తెలుసుకోవాలన్నారు. నిక్షయ్ వాహాన్‌రోజు ఎసిఎఫ్ క్యాంపు పెట్టి స్పెటం సాంపిల్స్ సేకరించి, అవసరమనుకున్న వారికి ఎక్స్‌రే తీయించాలని జిల్లా వైద్యాదికారి ఆసుపత్రి వైద్యులను ఆధేశించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రతి



మంగళవారం, గురువారం విధిగా నిర్వహించాలని, అందులో మహిళలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించాలని, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకునే వారిని చైతన్య పర్చేలా సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసావాలు అధిక సంఖ్యలో జరిగేలా ప్రతి వైద్య సిబ్బంది చూడాలని, వారిని ప్రోత్సాహించాలని సూచించారు. సీజెరియన్ ఆపరేషన్‌లను అవసరం మేరకు మాత్రమే నిర్వహించాలని వైద్యులకు సూచించారు. వైద్య సిబ్బంది అటెండర్ మొదలుకుని, మెడికల్ సూపరిండెంట్ వరకు సిబ్బంది అందరు సమయపాలన పాటించాలని, విదుల్లో అలసత్వం ప్రదర్శిస్తే, శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎంఆండ్‌హెచ్‌వో వెంకటరమణ హెచ్చరించారు. ప్రజలందరు ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ప్రాథమిక వైద్యకేంద్రాలకు వచ్చిన జిల్లా వైద్యాధికారులకు ఘనంగా పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యాం కుమార్, హెల్త్ ఆఫీసర్ పంజాల ప్రతాప్, డిస్ట్రిక్ హెల్త్ ఎడ్యుకేటర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నెలాఖరులోగా 2022-23 టెండర్ ధాన్యాన్ని బిడ్డర్‌కు అప్పగించాలి

మొదటి పేజి తురువాయి..

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో పెండింగ్‌లతో ఉన్న ఆక్షన్ ధాన్యంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రబీ సీజన్ 2022-23కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు 60శాతం ఆక్షన్ ధాన్యం లిఫ్ట్ చేయడం జరిగిందని, పెండింగ్ ఉన్న 40శాతం నిర్దేశిత గడువు డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు వారికి కేటాయించిన టెండర్ ధాన్యాన్ని వెంటనే బిడ్డరుకు అప్పగించాలని, ఆలస్యం చేస్తున్న రైస్ మిల్లులను అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేయాలని, నిర్దేశించిన గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. టెండర్ ప్యాడి గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ



మెనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరల అధికారి రాజేందర్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు తదతరులున్నారు.

## 12 లోపు పోలింగ్ కేంద్రాలపై
# అభ్యంతరాలను సమర్పించాలి



మొదటి పేజి తురువాయి..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న 260 గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 260 గ్రామాలలోని 2268 వార్డులలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 2268 పోలింగ్ కేంద్రాలను గుర్తించి డ్రాఫ్ట్ జాబితా విడుదల చేశామని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు జాబితాను పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 12 లోపు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 200 ఓటర్ల వరకు 1734 పోలింగ్ కేంద్రాలు , 400 ఓటర్ల వరకు 468 పోలింగ్ కేంద్రాలు ,650 ఓటర్ల వరకు 76 పోలింగ్ కేంద్రాలు, మొత్తం 2268 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జాబితా వివరాలను పార్టీల కార్యకర్తలకు అందజేసి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు సందేహాలు ఉంటే తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 13న అభ్యంతరాల పై సంబంధిత మండలాల ఎంపీడీఓ అధికారులు స్క్రూట్ ని పూర్తి చేసి నివేదిక అందించాలన్నారు. డిసెంబర్ 16 లోపు జిల్లా కలెక్టర్ ఆమోదంతో తుది నిర్ణయం తీసుకొని డిసెంబర్ 17న గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎంపీడీఓల ద్వారా తుది పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డి.పి.ఓ. శేషాద్రి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, టిఆర్ఎస్ ప్రతినిధి రాజన్న, భాజపా ప్రతినిధి గోపి, సిపిఎం ప్రతినిధి రాజశేఖర్, టిడిపి ప్రతినిధి , వివిధ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు డ్యూటీ సవాళ్లతో కూడినది

మొదటి పేజి తురువాయి..

నూతన సాయుధ దళ (ఎఆర్) కానిస్టేబుల్స్‌తో కమిషనరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎఆర్ పోలీసు విధుల గురించి, క్రమశిక్షణ తదితర అంశాల గురించి పోలీస్ కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసు జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైందని, సమయ పాలన పాటిస్తూ అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని కోరారు. ఆర్మ్డ్ ఫోర్స్ సిబ్బంది అన్ని రకాల విధులు నిర్వహించడం జరుగుతుందని, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినప్పుడు సమయానుకూలంగా ఎలా ప్రవర్తించాలి, గార్డ్ డ్యూటీ విధులు, విఐపిలకు పిఎస్ఓలుగా విధులు, బిడి టీమ్స్, బాంబు స్క్వాడ్ విధులు, ఎస్కార్ట్ డ్యూటీలు, స్పెషల్ పార్టీ విధులు, ఇతర ముఖ్యమైన బందోబస్తు డ్యూటీలు చేసేటప్పుడు ఎలా ప్రవర్తించాలనే దానిపై వివరించారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షన, నీతి నిజాయితీ, నిబద్ధత ఎలాంటి ప్రలోబాలకు గురి కాకుండా పని చేసి పోలీసు వ్యవస్థకు, కమిషనరేట్‌కు, తెలంగాణ పోలీసుకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్, మల్లేశం, సంపత్ తదితరులున్నారు.

# నిషేధాజ్ఞల కొనసాగింపు

## - రామగుండం సిపి ఎం.శ్రీనివాస్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** రామగుండం కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, అనుమతి లేని డ్రోన్, డిజే సౌండ్స్‌పై నిషేధాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో, అలాగే చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలను డిసెంబర్ 01, 2024 నుంచి జనవరి 01, 2025 వరకు కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలపరిమితి మరింత పొడగించబడే అవకాశం కూడా ఉందని తెలిపారు. బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

# కన్న కొడుకుల కర్కశత్వం ...తల్లిని స్మశానంలో వదిలేసిన వైనం

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త :



జగిత్యాల మండలం రూరల్ గ్రామం మోతే స్మశానంలో వృద్ధురాలిని వదిలేసి వెళ్లిన కొడుకులు ఆ వృద్ధురాలికి స్మశానం లో కాలం వెళ్లదిస్తుంది తల్లిని ఇంట్లో ఉంచుకోలేని కొడుకు స్వయంగా తల్లిని స్మశానంలో వదిలి వెళ్లిన ఘటన పునరావృతం అయింది పన్నెండు రోజుల క్రితమే వృద్ధురాలు రాజవ్వ స్మశానంలో ఉంటుందన్న విషయం తెలుసుకొని జిల్లా సంక్షేమ అధికారి నరేష్ ఆస్పత్రిలో చికిత్స చేయించి అనంతరం సఖి కేంద్రానికి తరలించారు ఆ తర్వాత రాజవ్వ కొడుకులకు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించగా ఇంటికి తీసుకెళ్లారు అయితే మళ్లీ వృద్ధురాలిని తిరిగి స్మశానంలో వదిలిపెట్టడంతో బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తుంది పట్టణంలోని చిలుక వాడకు చెందిన రాజవ్వ కుమారుడు శ్రీనివాస్ మళ్ళీ వస్తానని చెప్పి మోతే స్మశాన వాటికలోని ఓ రూమ్ లో కన్న తల్లిని వదిలిపెట్టి వెళ్ళాడు చనిపోయిన తమ బంధువుల మూడు రోజుల కార్యం కోసం స్మశాన వాటికకు వచ్చిన ఓ మహిళ గదిలో నుండి వృద్ధురాలి మాటలు వినిపించడం తో వెళ్లి చూడగా కదలలేని స్థితిలో ఉన్న వృద్ధురాలు కనబడింది ఎందుకు ఇక్కడ ఉన్నావని అడుగగా తన కొడుకు శీను ఇక్కడ వదిలిపెట్టి వెళ్ళాడని తనను ఉంచడానికి ఎక్కడైనా గది చూసి వస్తానని వదిలి వెళ్ళినట్లు తెలిపింది కొంచెం అన్నం ఉంటే పెట్టండి చీరే ఉంటే ఇవ్వండి అంటూ వృద్ధురాలు మాట్లాడిన మాటలకు అక్కడ ఉన్న వారి హృదయాలను కరిగించాయి తమతో రావాలని ఆసుపత్రిలో వైద్యం చేయించి మరోచోట ఉంచుతామని మహిళలు అడగగా తన కొడుకు వచ్చి తీసుకువెళ్తాడని వృద్ధురాలు రాజవ్వ అమాయకంగా బదులిచ్చింది అయితే తనకు రాత్రి నిద్ర పట్టడం లేదని భయంగా ఉందని రాజవ్వ ఆవేదన వ్యక్తం చేసింది ఈ ఘటనతో రాజవ్వ కొడుకుల పై వయో వృద్ధుల సంరక్షణ చట్టం కింద కఠినంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు

## జూనియర్ కళాశాలలో పేరెంట్ , లెక్చరర్స్ సమావేశం

గొల్లపల్లి ,ప్రభాతవార్త :

ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు తొంబై రోజుల ప్రణాళిక అమలు చేయడానికి గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రతిరోజు కళాశాలకు పంపించాలని సెల్ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలని వచ్చే మూడు నెలలు పరీక్షల కాలం దృష్ట్యా అత్యధిక మార్కులు సాధించడమే లక్ష్యంగా చదివించాలని తల్లిదండ్రులు కళాశాలకు వచ్చి చదువు హాజరు విషయంలో సమీక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబుకు జైలు శిక్ష విధించాలి

చందుర్తి డిసెంబర్ 10 ప్రభాతవార్త

వేములవాడ మాజీ శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబుకు జైలు శిక్ష విధించాలని చందుర్తి మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు, మంగళవారం ఆయన మాట్లాడుతూ రమేష్ బాబు జర్మనీపౌరుడు అని హైకోర్టు తీర్పు ఇచ్చినప్పుడు ఇతన్ని జైల్లో పెడితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు, ఒక ప్రొఫెసర్ అని చెప్పుకునే రమేష్ బాబు కోర్టును మోసం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు., ఆయనకు ఓటు వేసిన ప్రజలను, కార్యకర్తలను అందరినీ మోసం చేశాడని ఇతనికి కోర్టు జైలు శిక్ష విధించాలన్నారు, 15 సంవత్సరాలు న్యాయస్థానాలను తప్పుదోవ పట్టించిన రమేష్ బాబుకుకు ఏ శిక్ష వేసిన తక్కువేనన్నారు, రమేష్ బాబు తండ్రి కమ్యూనిస్టు యోధుడు రాజేశ్వరరావు బలహీన వర్గాలసంక్షేమం కోసం పనిచేశాడని రమేష్ బాబు రాజేశ్వరరావు కుటుంబానికి మచ్చ తెచ్చాడని గుర్తు చేశాడు, కరోనా కష్టకాలంలో కూడా రమేష్ బాబు జర్మనీ లో ఉన్నాడని అప్పుడు కూడా ప్రజల సంక్షేమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు,వరదలు వస్తే అక్కడే ఉన్నాడన్నారు, కెసిఆర్ పుణ్యమాని, తెలంగాణ సెంటిమెంటుతో కారు గుర్తు పై గెలిచిండ్డే తప్ప రమేష్ బాబుకు సొంత ఇమేజ్ ఏమీ లేదన్నారు, కార్యకర్తల చెమట చుక్కలతో గెలిచి చివరికి కార్యకర్తలకే మోసం చేశాడన్నారు, రమేష్ బాబు హయాంలో వేములవాడ నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు,మోత్కురావుపేట రోడ్డును మధ్యలో వదిలేశాడాన్నారు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అతని పీఏ శ్రీనివాసరావు ప్రతి పనికి పర్సంటేజ్ లు తీసుకున్నాడని, కళ్యాణ లక్ష్మి, సిఎంఆర్, దళిత బందు,బీసీ బందు లో సైతం కమిషన్ లు వదల లేదన్నారు, ఇలాంటి మాజీ ఎమ్మెల్యే జీతభత్యాలు రికవరీ కొరకు కోర్టులో కేసు వేయాలని విజ్ఞప్తి చేశారు, చట్టాలను మోసం చేస్తున్న రమేష్ బాబు మీద నమ్మకం లేక లక్ష్మీనరసింహారావు కు ఎమ్మెల్యే టికెట్ఇస్తే రమేష్ బాబు లక్ష్మీనరసింహారావును ఓడించాడని గుర్తు చేశారు,ప్రజాస్వామ్యాన్ని, ప్రజలను,చట్టాలను మోసం చేసిన మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబుకు జైలు శిక్ష విధించాలని పెంటయ్య డిమాండ్ చేశారు.

## డిక్కీ సమన్వయకర్త శ్యాంకు సన్మానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా డిక్కీ(దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) సమన్వయకర్తగా నియమితులైన రాపల్లి మాజీ సర్పంచ్ నల్ల శ్యామ్ ను ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు బొజనపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా ప్రజలకు సేవలందిస్తున్నారని భవిష్యత్తులో ఇంకా అత్యున్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు సభ్యులు పొనగంటి రత్నం, మ్యాదరి రమేష్, బోడుగం గంగాధర్,మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి క్లాస్‌మేట్స్ ఔదార్యం

**-యాబై రెండు వేల రూపాయల నగదు అందజేత**

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలో గత వారం రోజుల కిందట హార్ట్ స్ట్రోక్‌తో గూడెం రాజు అను వ్యక్తి మరణించిన విషయం తెలిసిందే. ఇట్టి మరణ వార్త తెలుసుకున్న చిన్ననాటి (1989-90 బ్యాచ్) పదవ తరగతి క్లాస్‌మేట్స్ మిత్రులు కలిసి మృతుడి కుటుంబానికి సానుభూతి ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. గూడెం రాజు కుటుంబానికి ఏదైనా ఆర్థికసాయం చేయాలని తలచి తోచినంతలో ఆత్మీయ అమౌంట్ కలెక్టు చేయగా వచ్చిన 52,000 రూపాయలను మంగళవారం రోజున మిత్రులు అందరూ కలిసి మృతుడి భార్య లక్ష్మీకి అందజేశారు. మృతుడి కుటుంబానికి భవిష్యత్‌లో ఎలాంటి సహాయ సహకారాలైన అందించటానికి సిద్ధంగా ఉన్నామని మిత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకవరంమఠం శివప్రసాద్, నిలిగొండ రమేష్, ఉల్లెంగుల తిరుపతి, గడ్డం భాస్కర్‌రెడ్డి, వేముగంటి ప్రవీణ్, పోలోజు స్వతంత్రచారి, చెరుకు రాజయ్య, వేల్పుల రాములు, పోగుల రమేష్, పీచు రాజిరెడ్డి, పన్యాల లక్ష్మీ, గడ్డం విజయ, మధుసూధన్, పద్మ, జమున, బాలకొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంఘ అభివృద్ధికి కృషి చేస్తా

గొల్లపల్లి ,ప్రభాతవార్త :

సంఘ సభ్యులకు అందుబాటులో ఉంటూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని మాల మహానాడు వెంగలాపూర్ నూతన అధ్యక్షులు బొంకంటి రవి అన్నారు. గొల్లపల్లి మండలంలోని వెంగళపూర్ గ్రామంలో మాల మహానాడు అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యుల సమక్షంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొంకంటి రవి, ఉపాధ్యక్షుడిగా బొంకంటి నరేందర్ ,కార్యదర్శిగా చేర్ల గంగయ్య కోశాధికారిగా బొంకంటి లక్ష్మీ నరసయ్య.ఈ సందర్భంగా అధ్యక్షులు బొంకంటి రవి మాట్లాడుతూ గ్రామంలోని బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా మరియు సామాజిక పరంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తాను. ప్రత్యేకించి దళితుల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ వారి సమస్యను తక్షణమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.పలువురు శుభాకాంక్షలు తెలిపారు. నియామకానికి కృషి చేసిన సంఘ సభ్యులకు రవి ధన్యవాదాలు తెలిపారు

## సీఎం కప్ టోర్నమెంట్ మినీ స్టేడియంలో నిర్వహణ

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి సీఎం టోర్నమెంట్ జగిత్యాల రూరల్ మండల స్థాయి లో శ్రీ స్వామి వివేకానంద స్టేడియం జగిత్యాలలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్ రమాదేవి తెలియజేశారు ఈ క్రీడలు మూడు రోజుల పాటు జరగనున్నాయని డిసెంబర్ 11 వ తేదిన ఖో ఖో కబడ్డీ వాలీబాల్ బాలికలు ఉమెన్ కు సంబంధించిన పోటీలు నిర్వహణ జరుగుతుందని 12వ తేదీ నాడు బాలురు యువజనులకు సంబంధించిన క్రీడలు వాలీబాల్ ఖో ఖో కబడ్డీ 13వ తేది రోజు మెన్ ఉమెన్ కు సంబంధించినటువంటి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎన్ రమాదేవి తెలిపారు మంగళవారం రోజున నిర్వహించినటువంటి మండల స్థాయి పీడీ లు పీఈటీల అధికారుల సమావేశంలో విషయాలను చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది దీనికిగాను పాల్గొనే క్రీడాకారులు అందరూ కూడా సీఎం కప్ వెబ్సైట్లో అప్లోడ్ చేసుకున్నటువంటి ఎలిజిబిలిటీ ఫామ్ తో హాజరవ్వాలని తప్పనిసరిగా ఫార్మ్ పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జగిత్యాల రూరల్ మండలం స్పెషల్ ఆఫీసర్ బోనగిరి నరేష్ గారు ఎమ్మార్వో శ్రీనివాస్ ఎంఇఒ గాయత్రి ఎంపీవో కందుకూరి రవిబాబు రూరల్ మండలం కు సంబంధించిన పీడీలు పీఈటీ లు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

## భూ తగాదాల నేపథ్యంలో ఒకరి హత్య

**- ఇద్దరికీ జీవిత ఖైదు, ఒకరికి 5 సంవత్సరాల జైలు శిక్ష**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండలంలోని యమపూర్ గ్రామానికి చెందిన చెదుల రాజేందర్ వ్యవసాయం చేస్తూ జీవనం జీవిస్తుండగా, అదే గ్రామానికి చెందిన కాస సంజీవ్ కి మధ్యలో వ్యవసాయ భూమికి సంబంధించినటువంటి తగదలు తరచూ జరుగుతుండేవి. వీటిని మనుసులో పెట్టుకొని చెదుల రాజేందర్ ను ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో సుమారు 35 నెలల క్రితం పొలంలో ఒంటరిగా పనిచేస్తున్న రాజేందర్ ను గమనించిన కాస సంజీవ్, మండలంలోని గోదురు గ్రామానికి చెందినా తైదపల్లి రజినీకాంత్ తో కలిసి తమ వెంట తెచ్చుకున్న కత్తితో రాజేందర్ మెడ పై, కడుపులో విచక్షణారహితంగా పొడవుగా తీవ్ర గాయాలైన రాజేందర్ అక్కడికక్కడే మరణించాడు. ఆ తర్వాత ఈ ఇద్దరు నిందితులు రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన మంగలారపు లక్ష్మీనారాయణ తో కలిసి కేసు కు సంబందిచిన సాక్ష్యదారాలను నాశనం చేసినారు. మృతుని బార్య లత ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు నిందితులు అయిన కాస సంజీవ్, తైదపల్లి రజినీకాంత్, మంగలారపు లక్ష్మీనారాయణ లను కోర్టులో హాజరు పరచడంతో కేసును మంగళవారం విచారించిన న్యాయమూర్తి శ్రీ నారా యణ నిందితులు అయిన కాస సంజీవ్, తాడిపల్లి రజినీకాంత్ లకు జీవిత ఖైదు, ఒక్కొక్కరికి 10.000 జరిమానా, మంగలారపు లక్ష్మీనారాయణ కు 5 సంవత్సరాల జైలు శిక్ష తో పాటు 5000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. ఈ సందర్బంగా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతు సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకొలేరని పోలిసులు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. ఈ యొక్క కేస్ లో పీపీ గా మల్లేశం, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ గా ఇన్స్పెక్టర్ శ్రీను, ఎస్.ఐ ఉమాసాగర్, సి ఎం ఎస్సై రాజునాయక్, కానిస్టేబుల్ కిరణ్ కుమార్, కోర్టు కానిస్టేబుల్ రంజిత్ నిందితులకి శిక్ష పడడంలో కోర్టుకు సాక్షాధారాలు అందించడంలో ప్రముఖ పాత్ర వహించారు. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటం లో కృషి చేసిన పోలీసు అధికారుల ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ఇసుక లారీల పట్టివేత

ముత్తారం, ప్రభాతవార్త.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం తాడిచర్ల బ్లాక్ 1, 2 ఇసుక క్వారీల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీలను ముత్తారం మండలం ఖమ్మంపల్లి శివారు రంగయ్యపల్లి వద్ద మండల రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. వేబిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారన్న అనుమానంతో లారీలను పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న లారీలను మంథని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**- కేసు నమోదు**

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన జాన అరవింద్, కేశవేన వెంకటేష్ లు తమ స్వంత ట్రాక్టర్లతో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఆ వైపు పెట్రోలింగ్ కు వెళ్ళిన ఎస్ఐ తోట తిరుపతి కి మండలంలోని వల్భాపూర్ గ్రామం వద్ద ఎదురు కావడంతో ట్రాక్టర్ల యజమానులను విచారించగా నిజమేనని తేలడంతో ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి పై ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## భూమి అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న ముగ్గురిపై కేసు నమోదు

చందుర్తి డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఇంటిని అక్రమంగా గిఫ్ట్ డీడీ కిం దరిజిస్ట్రేషన్ చేసుకున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. సీఐ కథనం ప్రకారం ..... చందుర్తి మండలం నర్సింగపూర్ గ్రామానికి చెందిన జాగిరి దేవలింగం అలియాస్ దేవయ్యకు నలుగురు కుమారులు ఉన్నారు. ఇందులో జాగిరి నర్సయ్య ఇంటికి రూ.80 వేలు ధర కట్టుకుని ఉంచుకున్నారు. ఇతని సోదరుడు జాగిరి పర్శరాములు ఇదే ఇంటిని ఆయ నకూతురు మానస పేరిట గిఫ్ట్ డీడీ కింద రిజిస్ట్రేషన్ చేయించారు, పర్శరాములు అల్లుడు నెరెళ్ల రమేశ్ డ్యాకుమెంట్ రైటర్ కావడంతో అక్రమ పట్టా చేయడంలో అతని ప్రమేయం ఉందని ముగ్గురిపై కేసు నమోదు చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్ కేసు నమోదైనా పర్శరాములు ఆయన కూతురు మానసను అరెస్టు చేయగా, రమేశ్ తప్పించుకున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు వివరించారు.

## తల్లిదండ్రుల-అధ్యాపకుల సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రుల-అధ్యాపకుల సమావేశం మంగళవారం జరిగింది. ప్రిన్సిపాల్ గౌసుల్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు వచ్చి తరగతులకు విని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఎన్ఎస్ఎస్ పీఓ గంగాప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్, నటరాజన్, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, రాజు, వంశీ, శిరీష, జయదేవ, సంజీవ్, సాయికృష్ణ, సంధ్య, స్వరూప, వసుధ, లక్ష్మణ్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్‌చైర్మెన్‌కు సన్మానం

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని మండల సమాఖ్య సంఘం ఆఫీస్‌లో కథలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీషహరిప్రసాద్‌లను జిల్లా యంత్రాంగం డీపీఎం ఎల్ హెచ్ మల్లేశం, డీపీయం ఐబీ విజయ భారతి, మండల ఏపీయం నరహరిలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీసీఎస్ అంజయ్య, రాజేందర్, అశోక్, విజయనిర్మల, మండల సమాఖ్య అధ్యక్షులు, 33గ్రామాల వీవో ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

## వల్లంపల్లి ఆడబిడ్డ రుచిత పెళ్లికి అండగా కాంగ్రెస్ నాయకులు

భీమారం, ప్రభాతవార్త



మండలంలోని వల్లంపల్లి గ్రామానికి చెందిన ఆడబిడ్డ రుచిత పెళ్లికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు. భీమారం మండలాధ్యక్షులు, దోసిలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి రూ. 10వేలు, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు రూ. 5వేలు, వెల్మ నవీన్‌రెడ్డి రూ. 10వేలు, మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదం వినోద్ రూ. 3వేలు, సాయిని గంగారెడ్డి రూ. 2వేలు, వల్లంపల్లి కాంగ్రెస్ టీం రూ. 5వేలతో పాటూ ఒడ్డె రాంరెడ్డి, గౌరీ దశరథం, చెటిపెల్లి రాజేశ్వర్, కొప్పుల కృష్ణారెడ్డి, దర్పనాల లక్ష్మీనర్సయ్య, వెల్మ రాజరెడ్డి, సందెలా తిరుపతి, మోహన్‌రావుపేట్ లచ్చన్నలకు రుచిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. .

## తెలంగాణ తల్లిని అవమానపరిచారని నిరసన

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ తల్లికే అవమానపరిచి, కాంగ్రెస్ ప్రభుత్వం తమ పార్టీ అనుకూలంగా నిర్మాణాలు మార్చడం పట్ల బీఆర్ఎస్ నాయకులు పట్టణంలో మంగళవారం గత తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లికి చేసిన అవమానాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ఆదేశాల మేరకు పాలాభిషేకం చేసినట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీటి వెంకట్రావ్, ఫహీం, వనతడుపుల అంజయ్య, పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో రెండు ఇండ్లలో చోరీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని రెండు ఇండ్లలో చోరీ జరిగినట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. వారి వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చల్ల లక్ష్మీరాజం ఇంట్లో సుమారు మూడు తులాల బంగారం, 18తులాల వెండి, కొత్తపల్లి రాజేశ్వరి ఇంట్లో సుమారు తులాల బంగారం బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

బుగ్గారం 10 డిసెంబర్ ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు బుగ్గారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గాలిపెల్లి మహేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమస్ఫూర్తితో అన్ని వర్గాలకు అనుకూలంగా ఆనాడు తెలంగాణ ప్రజల గుండెల్లో రూపుదిద్దుకున్న విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్ పార్టీ వారికి నచ్చినట్లు రూపకల్పన చేస్తున్నట్లు తెలుస్తోంది తెలంగాణ ప్రజల మనోభావాలను ధిక్కరిస్తూ విగ్రహాన్ని మార్చడాన్ని బుగ్గారం మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ముక్త కంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పొన్నం సత్తన్న గౌడ్, సిరినేని మల్లేశం, మూల శ్రీనివాస్ గౌడ్, దశర్థి పూర్ణచందర్, ఎం డి రెహమాన్, కట్ట రాజేందర్, దొర్నగడ్డ. జగన్, చెన్నమల్ల ప్రవీణ్, ఎం డి అఫ్సర్, మంచాల శ్రీనివాస్, పాదం సత్తన్న, కల్లెం మోహన్, కొమ్మినేని విజయ్, కొమురయ్య, ఎరవేణి వినోద్, రంజిత్, ఎం డి నిజాం, చేటిపెల్లి ప్రభాకర్, పొన్నం శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## న్యాయపోరాటంలో గెలిచిన ఎమ్మెల్యేకు శ్రీనివాస్‌కు అభినందనలు

కోరుట్ల, ప్రభాతవార్త



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేసిన సుదీర్ఘ న్యాయపోరాటంలో మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు భారతదేశ పౌరుడు కాదు అని ఉన్నత న్యాయ స్థానం తీర్పు ఇవ్వడం పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ మాజీ ఎమ్మెల్యే రమేష్‌బాబు భారతదేశ పౌరసత్వం లేనప్పటికీని ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రభుత్వం నుండి జీతభత్యాలు పొందాడని, దీనిపై ప్రస్తుత వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ 15ఏళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం చేసి విజయం సాధించినందుకు అభినందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నుండి పొందిన జీతభత్యాలతో పాటూ అలవెన్సుల రూపంలో పొందిన డబ్బులు తిరిగి ప్రభుత్వానికి జమ చేయాలన్నారు. భారతదేశ పౌరసత్వం కూడా లేనటువంటి వ్యక్తికి టికెట్ ఇచ్చి శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయించినటువంటి బీఆర్ఎస్ పార్టీపై తగు చర్యలు తీసుకోవాలని జువ్వాడి డిమాండ్ చేశారు.

## మోకాలి శస్త్ర చికిత్సకు ఎల్ఓసీ అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామానికి చెందిన పంజాల నర్సాగౌడ్ నిమ్స్ ఆస్పత్రిలో మోకాలికి శస్త్ర చికిత్స అవసరం కాగా ఇట్టి విషయాన్ని గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ గుగ్గిళ్ల సురేష్‌గౌడ్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన నర్సింగరావు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో మాట్లాడుతూ రెండు రోజు వ్యవధిలో రూ. 1లక్ష 50వేల ఎల్ఓసీ మంజూరీ చేయించారు. ఇట్టి ఎల్ఓసీని మెట్‌పల్లి భవన్‌లో నర్సాగౌడ్‌కు నర్సింగరావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యవసరమైతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని లక్షల రూపాయలైనా మంజూరీ చేయడానికి సిద్ధంగా ఉన్నదన్నారు. నర్సాగౌడ్ కుటుంబ సభ్యులు తక్షణమే ఎల్ఓసీని మంజూరీ చేయించిన జువ్వాడి నర్సింగరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ సురేష్‌గౌడ్, బీసీ సెల్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, పంజాల శ్రీను, మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన విజయోత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం సీయం కప్ -2024పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనిల్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ బట్టు తిరుపతి, ఎంపీడీఓ రామకృష్ణ, ఎంఈఓ గంగుల నరేశం, పీఈటీలు పట్టణ నాయకులు, మున్సిపల్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయి

అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:

క్రీడాలు మానసిక వికాసాన్ని కల్పిస్తాయని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం సీఎం కప్ మండల స్థాయి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అదనపు కలెక్టర్ పరిచయం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని కల్పిస్తాయని, గెలుపు ఓటములు సహజమని అన్నారు. మండల స్థాయిలో జరుగుతున్న క్రీడలను పరిశీలించి పలు సూచనలు చేశా రు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, విద్యాధికారి సులోచన, నాయక్ తహసిల్దార్ రాజశేఖర్, ప్రధానోపాధ్యాయురాలు లలిత, కాంగ్రెస్ నాయకులు బుర్ర రాములు గౌడ్, సంధి మల్లారెడ్డి, కడారి తిరుపతి, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, బిజెపి నాయకులు గంగుల కొమురెల్లి, సిపిఐ నాయకులు ఇరుగురాల భూమేశ్వర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, క్రీడాకారులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ లక్ష్య సాధనలో బ్యాంకర్లు సహకరించాలి

**- అడిషనల్ కలెక్టర్ గౌతం రెడ్డి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ గౌతం రెడ్డి అన్నారు. సెప్టెంబర్ త్రైమాసిక సమీక్ష సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అర్హులైన లబ్ధిదారులకు రుణ సదుపాయం తక్షణమే అందించాలని ఆదేశించారు. జిల్లాలోని బ్యాంకు రుణ లక్ష్యాలు సెప్టెంబర్ 30 నాటికి సంబంధించిన పలు అంశాలపై అడిషనల్ కలెక్టర్ మంగళవారం బ్యాంకు అధికారులు మరియు సంబంధిత ఏజెన్సీ సంస్థలతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో డిసిసి మరియు డీఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. గత సమావేశంలో చర్చించిన అంశాల పట్ల బ్యాంకర్లు, అధికారులు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోజు రోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో.. సైబర్ మోసాల గురించి అలాగే ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సులు ప్రతీ బ్యాంకు శాఖలు తమ సేవ సంబంధిత గ్రామాల్లో విరివిగా నిర్వహించి వారిని చైతన్యవంతం చేసేందుకు ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలో సెప్టెంబర్ త్రైమాసికంలో వ్యవసాయ రుణాలు 2002 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. అలాగే వీధి వ్యాపారులకు సంబంధించి మూడవ విడతలో 1652 మందికి రుణాలు మంజూరు చేసామని తెలిపారు. అలాగే సూక్ష్మ చిన్న మరియు మధ్యతరహా రుణాల కింద 326 కోట్లు మంజూరు చేశారు పి ఎం ఎఫ్ ఎం ఈ కింద ఇప్పటికే 337 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆశించినంత పురోగతి సాధించని బ్యాంకులతో నిరంతరం సమీక్ష నిర్వహిస్తూ అన్ని రకాల పథకాలు అమలయ్యేలా చూడాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న స్వశక్తి సంఘాలకు 473 కోట్లు, పట్టణ ప్రాంత సంఘా లకు 40 కోట్లు అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రాం కుమార్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రిజినల్ హెడ్ ప్రవీణ్ గోపాలన్, నాబార్డ్ డిడిఎం దిలీప్ చంద్ర, ఆర్బీఐ ఎల్. డి. ఓ. సాయితేజ రెడ్డి, డిపిఓ రాంచందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్ తో పాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల వార్త

## జిల్లా టీఎన్జీవో అధ్యక్షునికి సన్మానం

జగిత్యాల టౌన్.ప్రభాత వార్త:



తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా నాగేందర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టినందుకు తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా తరఫున జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో మంగళవారం బొకేతో శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎల్ మనోహర్ సహాయ సంచాలకులు జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ హాజరై అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్ ఉపాధ్యక్షులు గరిగంటి రవి కోశాధికారి గణేష్ ఇతర సంఘ సభ్యులు రాష్ట్ర కేంద్ర సంఘ నాయకులు ఎలిగేటి రవీందర్ ఆనందం రాజకుమార్ కార్యాలయపు పర్యవేక్షకులు అశోక్ కుమార్ సీనియర్ అసిస్టెంట్లు సంతోష్ శైలజ శేఖర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

గిత్యాల మండలం రూరల్ గ్రామం చలిగల్ శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో మంగళ వారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు జాతీయ మానవ హక్కుల మండలి ఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు సంస్థ జాతీయ అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు తో పాటు మాడభూసి శ్రీధర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా చట్టపరమైన హక్కులు వచ్చాయని హక్కులు అడిగితే వస్తాయి తప్పా మౌనంగా ఉంటే ఏ హక్కు దరిచేరదు అని ప్రశ్నించే తత్వం పెరుగాలని యావత్ ప్రపంచంలో హక్కులను అడిగి పొందే హక్కు కేవలం భారత దేశంలోనే ఉందని వివరించారు సంస్థ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు ఐల్నేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సంస్థ ఏర్పాటు నిర్మాణం సంస్థ సేవలు ఇప్పటివరకు సంస్థ అభివృద్ధి చెందిన తీరు అనతికాలంలోనే సాధించిన విజయాలను గురించి తెలిపారు జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలకు నేషనల్ హుమాన్ రైట్స్ కౌన్సిల్ ఎన్ జిఓ ను విస్తరిస్తామన్నారు బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. లక్ష్మారెడ్డి సీనియర్ న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ చట్టాలు హక్కులు వాటిని సాధించే విధానాలను వివరించారు సీనియర్ జర్నలిస్ట్ హక్కుల ఉద్యమ కారుడు చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హక్కుల కార్యకర్తగా ఎదిగి ప్రశించినప్పుడే మన చట్టపరమైన హక్కులను



సాధించుకోగలమన్నారు శ్రీనివాస్ రావు స్థాపించిన ఈ సంస్థ జాతీయ స్థాయిలో ఎదిగి హక్కుల సాధనలో సమాజసేవలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాక్షించారు జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.లక్ష్మా రెడ్డి, సీనియర్ న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరమల్ల సందీప్ కార్యదర్శి నాగరాజు సేర్ప్ ఎ.ఓ. శ్రీనివాస రావు లంక దాసరి శ్రీనివాస్ రమేష్ అస్ఫర్ ఖాన్ గౌరిషెట్టి చంద్ర శేఖర్ హరిశంకర్ అప్పం చిన్నారెడ్డి కొక్కుల ప్రభాకర్ ప్రశాంత్ రావు కాసారాపు శంకర్ గౌడ్ డా.నక్క రాజు గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పాలభిషేకంతో బీ.ఆర్.ఎస్ పార్టీ శ్రేణుల నిరసన

ప్రభాతవార్త బీర్పూర్:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం రోజు బీర్పూర్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఉద్యమస్ఫూర్తితో రూపుదిద్దుకున్నటువంటి ఆనాటి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుమన్, సీనియర్ నాయకులు కొలుముల రమణ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను తెలంగాణ తల్లి చేతిలో నుంచి తొలగించడం సరికాదని నూతనంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో ఎందరో ఉద్యమ నాయకులు మేధావులు కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపుదిద్దారని అటువంటి విగ్రహాన్ని మార్చడం సరికాదని ప్రభుత్వాలు మారినప్పుడు ప్రజల తలరాతలు మార్చేందుకు కృషి చేయాలని అది కాకుండా విగ్రహరూపురేఖలు మార్చడం సరికాదని తెలంగాణ ప్రజల మనసుల్లో ముద్ర వేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించడం ఎవరి వల్ల కాదని ఉద్యమ సమయంలో ఉద్యమస్ఫూర్తితో ఏర్పర్చిన విగ్రహం ఆనాటి తెలంగాణ తల్లి అని జై తెలంగాణ జై జై తెలంగాణ కార్యకర్తలతో కలిసి నిరసన తెలియజేస్తూ నినాదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెరుగు రాజేశం, చిక్రమ్ రవీందర్, ఉయ్యాల కిషన్ మరియు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో నిరసన

సారంగాపూర్ ప్రభాత వార్త:



మండలం లో నీ రేచపల్లి గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యం లో మంగళవారం నిరసన్ తెలిపారు ,ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పు చేసినందుకు నిరసిస్తూ గ్రామం లో తల్లి తెలంగాణ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు ,కేటీఆర్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని నాయకులు తెలిపారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొండ ప్రభాకర్, బైరి మల్లేశం ,ఎండబెట్ల ప్రసాద్,ఒడ్నాల జగన్, సాతర్ల రమేష్,మ్యకల జెలెందర్,ఎరుకొండ రాజు, అజ్మీరా శ్రీలత శ్రీనివాస్, దిటి రాజు మర్రి గంగన్న,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన జిల్లా బేస్ బాల్ ఛాంపియన్ సీప్ పాటల పోటీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల జిల్లా జగిత్యాల జిల్లాలో నాలుగవ తెలంగాణ సీనియర్ ఉమెన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి. డిసెంబర్ ఏడవ తేదీ నుండి జరిగిన రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలలో 18 జిల్లాలు పాల్గొన్నాయి. ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎస్ దిలీప్ సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ జేఎన్టీయూ హైదరాబాద్ గోపాల్ ఐబీఎం సాఫ్ట్వేర్ సొల్యూషన్ పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం హైదరాబాద్, ద్వితీయ స్థానం రంగారెడ్డి, తృతీయ స్థానం నిజామాబాద్ లుగా నిలిచాయి. విజేతలకు బేస్బాల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ జనరల్ సెక్రెటరీ శ్వేత, ట్రెజరర్ ద్వీప కే కృష్ణ బహుమతులు ప్రధానం చేశారు. ఇంత చక్కటి టోర్నమెంట్ నిర్వహించిన బేస్ బాల్ అసిషియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమర్నాథ్ రెడ్డి మరియు గంగాధర్ లను శ్వేతా గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, వెంకటేష్, గౌతమ్, మనోహర్, శ్రీరామ్, విజ్ఞాన్ సామంత్, సందీప్, అరుణ్, ప్రశాంత్, శశి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. చివరగా ప్రధాన కార్యదర్శి గంగాధర్ టోర్నమెంట్ కి సహాయపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు

## డిఈఓను సన్మానించిన రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా విద్యాశాఖాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కె. రాము ను జగిత్యాల జిల్లా అవార్డీ టీచర్స్ అసోసియేషన్ ( ఆటా) ప్రతినిధులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటా జిల్లా ప్రధాన కార్యదర్శి జూపాక సుదర్శన్, ఆటా ప్రతినిధులు కొండపలుకుల నర్సింగరావు, అందె నారాయణ, కడకుంట్ల అభయ్ రాజ్ పాల్గొన్నారు.

## బీర్పూర్ మండల సీఎం కప్ క్రీడల ప్రారంభం

ప్రభాతవార్త బీర్పూర్:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో సీఎం కప్ క్రీడలను ఎంపీడీవో లచ్చాలు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. వివిధ గ్రామాల పాఠశాల విద్యార్థులకు టీములుగా విభజించి పీఈటీ టీచర్స్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ముంతాజ్ బుద్దిన్, ఎంఈఓ నాగభూషణం, హెడ్మాస్టర్ భాస్కర్ రెడ్డి, సత్యరాజ్ మూర్తి, పిడి లక్ష్మణ్, మంజుల, మహేందర్ ,మహేష్ ,మనోహర్ ,సాగర్, నరేష్ పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి

**కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మండలం లోని బండ లింగాపూర్ గ్రామంలో మంగళవారం కాంగ్రేస్ కార్యకర్తలతో కలిసి పలు అభివృద్ధి పనులను నర్సింగరావు ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామంలో ఎల్లమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు, దూదేకుల వాడ సంఘం వరకు సిసి రోడ్,రూ. 12 లక్షలతో అంగన్వాడి స్కూల్ కు ప్రహరీ గోడ, టాయిలెట్ రూమ్ లు కిచెన్ రూములు, మహాలక్ష్మి టెంపుల్ కు ముందర రూ. 3 లక్షలతో సిసి రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి అభివృద్ధి నిధుల మంజూరుకు కృషి చేసిన జువ్వాడి నరసింగరావుకు మెట్పల్లి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి తో పాటు, గ్రామస్తులు, కార్యకర్తలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండి హనుమాన్ చైర్మన్ రామానుజం,కాంగ్రేస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి రాజేందర్, మాజీ సర్పంచ్ జంగస్వామి,నాయకులు నారాయణ గౌడ్, ప్రతాపరెడ్డి, ఇట్టేడి గంగారెడ్డి, క్యాతం చిన్నారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడుగు చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాధ కద్రవ్యాల వినియోగంతో పొంచి ఉన్న ముప్పు

**- మెట్‌పల్లి సిఐ నిరంజన్ రెడ్డి**

మెట్ పల్లి, ప్రభాతవార్త:

సమాజంలో యువత చెడు మార్గాల్లో పయని స్తున్నారంటే మాదకద్రవ్యాల వినియోగ మేనని, మాధకద్రవ్యాల తో ముప్పు పొంచి ఉందని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీస్ కళాబృందం వారిచే సామాజిక అంశాల పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో భాగంగా.. మూఢ నమ్మ కాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాల నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమం లో భాగంగా ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని , తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని కళాబృందం సభ్యులు తెలిపారు.అనంతరం సిఐ నిరంజన్ రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయ సహాకారలు ఉంటాయని అన్నారు. వాహన దారులు మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత తప్పనిసరి అని వివరించారు. ప్రపం చంలోని ఏ ప్రాంతం కూడా మాదకద్రవ్యాల శాపం నుండి విముక్తి పొందలేదని, మనందరికీ తెలిసినట్లుగా కొంతమంది వ్యక్తులు,చాల మంది విద్యార్థులు మానసిక, శారీరక ఆనందాల కోసం, మరే ఇతర కారణాల వలన మాదక ద్రవ్యాలు తీసుకోవడం, పొగ త్రాగడం, మద్యపానం సేవిం చడం చేస్తుంటారని, ఇది చట్ట విరుద్ధమైన విష యమని,ఇలా చేయడం వలన దాని పర్యవ సానాలు పాల్గొన్న వ్యక్తిని మాత్రమే కాకుండా వారి కుటుంబం తో పాటు సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తుందని అన్నారు. భారతదేశంలో సాధారణంగా దుర్వినియోగం చేయబడిన డ్రగ్స్



గంజాయి, హెరాయిన్, కొకైన్ ఇవన్నీ డ్రగ్స్ తీసు కోవడం వలన ఆత్మహత్య ఆలోచనలు, డిప్రెషన్, ప్రవర్తనలో మార్పు వంటి సమస్యలు తీవ్రమైన ప్రభావాలను చుపిస్తాయని వీటికి దూరంగా ఉండాలని సూచించారు. చాలామంది యువత డ్రగ్స్ కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, అందువల్ల మన యువ తలో,విద్యార్థుల్లో దీని గురించి అవగాహన పెంచడం, వారు దానికి లొంగిపోకుండా నిరోధించడం చాలా ముఖ్యమని, మన విద్యా ర్థులు ఎప్పటికీ మాదక ద్రవ్యాల వినియోగం చేయరని, అట్టి వాటికి దూరంగా ఉంటారని నేను హృదయపూర్వకంగా ఆశిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళా బృందం, పోలీస్ సిబ్బంది, ఇన్చార్జి ప్రిన్సిపాల్ బొడ్డు శ్రీనివాస్, కట్ట జగపతి నరసయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ వ్యవసాయంపై అవగాహన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని ఎర్దండి గ్రామంలో ప్రకృతి సిద్ధ ఆర్గానిక్ వ్యవసాయంపై మంగళవారం రైతులకు అవగాహన నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర కిషన్ సింగ్ కార్యదర్శి ఆచార్య విజయభాస్కర్ ప్రకృతి సిద్ధ వ్యవసాయ వ్యవస్థా పకులు రైతులకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో గోవులను పెంచుతున్న రైతులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి యువ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గాదె రాజన్న, గుజ్జుల రాజిరెడ్డి, విడిసి చైర్మన్ సాన గంగారెడ్డి, బాశెట్టి గణేష్, దాసరి శ్రీనివాస్, దాసరి గంగ నర్సయ్య, బర్లపాటి చంద్రశేఖర్, పశువుల శంకర్, తేలు శ్రీనివాస్, ఉప్పల రాజిరెడ్డి, పిట్టల వంశీ పాల్గొన్నారు.

# పందులకు రోగ నిరోధక టీకాలు

మెట్పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని వెల్లుల్ల గ్రామంలో పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధ్వ ర్యంలో మంగళవారం పందులలో క్లాసికల్ స్వైన్ ఫీవర్ నిరోధక టీకాలు ఉచితంగా వేయడం జరిగిందని మండల పశువైద్య అధికారిణి డాక్టర్ మనీ షా పటేల్ తెలిపారు.కాగా ఇది వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి, ఆరోగ్యవం తమైన స్వైన్ వైరస్ సోకిన స్వైన్ ప్రత్యక్షంగా, లాలాజలం, నాసిక స్రా వాలు, మూత్రం మలంలో ద్వారా వ్యాపిస్తుంది.ఈ ఉచిత టీకాల కార్య క్ర మంని పందుల పెంపకం దారులు అందరు వినియోగించుకోవాలని మనీషా పటేల్ కోరారు. పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య, ఆఫీస్ సబర్డినేట్ చిరంజన్, దిలీప్ పాల్గొన్నారు.

# హిందువులపై దాడి పట్ల నిరసన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



బంగ్లాదేశ్ లో హిందువుల పై దాడిని నిరసిస్తూ పట్టణంలోని శాస్త్రి చౌరస్తా వద్ద ఆ దేశ జాతీయ పతాకాలు మంగళవారం భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా భజరంగ్ దళ్ కార్యకర్తలు మాట్లాడుతూ.. బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువుల ఊచకోత కు మద్దతిస్తూ, హిందువులపై దాడులు చేయిస్తూ అరాచకాలు చేస్తుందని,ఆ దేశంలో హిందువులపై దాడులను ఖండిస్తున్నామని అన్నారు. అలాగే పార్టీలకు అతీతంగా మన హిందువులపై దాడిని ఖండించాలని ,హిందువులంతా ఏకమై ముక్తకంఠంతో బంగ్లాదేశ్లో హిందువులపై అరాచక దాడులు జరుగుతున్న విషయమై ప్రతి గ్రామంలో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హిందువులు, భజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు,నాయకులు పోహార్ తుకారం, గుంటుక గంగాధర్ ,గట్టడి విజయ్, ఇల్లెందుల కృష్ణమాచారి ,గుంటుక సదాశివ్, కొల్లెపు శ్రీనివాస్, బెజ్జారపు మురళి,తోకల సత్యనారాయణ,మాధవన్,

# నర్సింగరావు సన్మానించిన పిఆర్‌టియు ఉపాధ్యాయులు

మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :

మెట్ పల్లి పట్టణంలో ఉపాధ్యా సంఘ భవనానికి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి నిధులు మంజూరు చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావును మంగళవారం కలిసి ఉపాధ్యాయ సంఘం నాయకులు ఘనంగా సన్మానం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఎళ్ల వేళలో అందుబాటు నుండి ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే తక్ష ణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఉపాధ్యా యులు గంగ ప్రసా ద్, బాలకిషన్, నాగ రాజ్,లక్ష్మి నరసయ్య, చిన్నయ్య, గణేష్ లు పాల్గొన్నారు



# మెట్‌పల్లి వార్త



## తెలంగాణ తల్లిని అవమాన పరిచారని నిరసన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ తల్లినే అవమానపరిచి,కాంగ్రేస్ ప్రభుత్వం తమ పార్టీకి అనుకూలంగా నిర్మా ణాలు మార్చడం పట్ల బిఆర్ఎస్ నాయకులు పట్టణంలో మంగళ వారం గత తెలంగాణ తల్లి విగ్రహా నికి పాలాభిషేకం చేసి నిరసన వ్యక్తం చేశారు.కాగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి కి చేసిన అవమానాన్ని నిరసిస్తూ.. బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ల ఆదేశాల మేరకు.. తెలం గాణ తల్లి విగ్రహానికి(గత) పాలాభిషేకం చేసామని బిఆర్ ఎస్ నాయ కులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, కౌన్సిలర్ బంగారుకాళ్ళ కిషోర్, లంక గంగాధర్, నాయకులు జక్కం బాబు, మొరపు తేజ, శ్రీనివాస్, గజం రవి, శ్యామ్,జియా, దశరథం, సుమన్, వాహిద్,హనుమాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎండోమెంట్ పరిధిలోకి ఎల్లమ్మ ఆలయం

**-అడ్డుకుని నిరసన వ్యక్తం చేసిన గ్రామస్తులు**

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెటుపల్లి మండలం లోని వెల్లుల్ల గ్రామంలో గల సుప్రసిద్ధ ఖిఎల్లమ్మఖి ఆలయాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకున్నట్లు ఉత్తర్వులు జారీ చేయగా.. మంగళవారం ఎల్లమ్మ ఆలయానికి విచ్చేసిన ఎండోమెంట్ అధికారులను గ్రామస్తులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే.. దేవాదాయ శాఖ అధికారులు ఈ నెల 3 న ఎల్లమ్మ ఆలయం ఎండోమెంట్ ఆధీనంలోకి చేర్చబడిందని ఉత్తర్వులు జారీ చేసారు. కాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి మేరకు కొందరి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి, దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఎండోమెంట్ అదినంలోకి తీసుకొని, ఆలయ ఈవో గా కోరుట్ల సాయిబాబా ఆలయ ఈవో కె. కాంతరెడ్డి ని నియమిస్తున్నామని తెలిపారు. అయితే గ్రామస్తులు కొందరు ఎండోమెంట్ ఆధీనంలోకి తీసుకోవడం పై వారి ఉపాధి కోల్పోతామని ఎండోమెంట్ కు ఆలయాన్ని ఇవ్వమని జీవోను వెనక్కి తీసుకోవాలని చెప్పగా.. ఎల్లమ్మ దేవస్థానం సమీపంలో పనిచేస్తున్న వారికి అన్యాయం చేయమని, వారికి కూడా ఉపాధి కల్పించే విధంగా తోడ్పడుతామని తెలిపారు.కాగా ఆలయం వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సిఐ నిరంజన్ రెడ్డి నేతృత్వంలో పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూనియర్ అసిస్టెంట్ కృష్ణ తేజ, ఈవోలు వెంకన్న, విక్రం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్మాణ, స్థానిక అవసరాలకు ఇసుక రీచ్‌లు గుర్తించాలి

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా ర్త

ప్రభుత్వ నిర్మాణ, స్థానిక, వాణిజ్య అవసరాలకు ఇసుక రీచ్ లు గుర్తించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ శ్యాండ్ కమిటీ మీటింగ్ జిల్లా సమీకృత కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. జీఓ నెంబర్ 3, టీజీ ఎం.డీ.సీ లక్ష్యం తదితర అంశాలపై సమీక్షించారు.జిల్లాలో ఎన్ని ఇసుక రీచ్ లు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. ప్రస్తుతం క్యూబిక్ మీటర్ ఇసుకకు రూ. 100 ఉండగా, రూ.160 కి పెంచాలని కమిటీ ప్రతిపాదనలు చేశారు. చెక్ డ్యాంల నిర్మాణాలకు ఇబ్బంది కాకుండా ఇసుక తీయాలని ఆదేశించారు. పీ.సీ.బీ ఇతర శాఖల సమన్వయంతో ఇసుక తరలించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి, డీ.టీ.ఓ. లక్ష్మణ్, జిల్లా ఇరిగేషన్



అధికారి అమరేందర్ రెడ్డి, సర్వే ఏడీ వినయ్ కుమార్, మిషన్ భగీరథ ఈఈ జానకి తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ డ్రైనేజీకి భూమి పూజ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



పట్టణంలోని 23 వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజ్ , కల్వర్టు ల నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ మంగళవారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవన వాతావరణకు మౌలిక వసతుల కల్పన ఎంతో ముఖ్యమైనది ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. 23 వ వార్డులో డ్రైనేజీ నిర్మాణం కోసం మూడున్నర లక్షల రూపాయల జనరల్ నిధులను కేటాయించుకొని, సిసి మురికి కాలువ నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు.అనంతరం కాంట్రాక్టర్ తో నాణ్యతా ప్రమాణాలతో అనుకున్న సమయం కంటే ముందుగానే సిసి డ్రెన్ మరియు కల్వట్ల నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు రాపల్లి అరుణ, అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ , ఏ.ఈ నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత

తంగళ్ళపల్లి,డిసెంబర్ 10,ప్రభాతవార్త:



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ఆధ్వర్యంలో విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు పెంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు బీసీ సంఘం నేతలు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు పెంచి విద్యార్థుల సమస్యలను తీర్చాలని కలెక్టర్ కు విన్నవించారు.విద్యార్థులకు వున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా కార్యదర్శి సిలువేరి మల్లేశం, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి అరుణ్ తేజ చారి,జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంబు ఎలందర్,తంగళ్లపల్లి మండల అధ్యక్షులు ఎగుర్ల కర్ణాకర్,బోయిని పెల్లి మండల అధ్యక్షులు పెంచల మహేష్ పటేల్,ఎల్లారెడ్డి పేట మండల అధ్యక్షులు పెద్దోళ్ల బాలయ్య, రుద్రంగి మండల అధ్యక్షులు మీసాల మల్లేష్ పటేల్, గంభీరావుపేట మండల అధ్యక్షులు కాల్వ ప్రసాద్, సామల రమేష్, కాసార్ల అరుణ్ , మొగుళోజి నర్సయ్య తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు..

## సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రజా పాలన విజయోత్స వాల్లో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్2024 క్రీడపోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్స వాలలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ లెవెల్ సీఎం కప్ 2024 క్రీడా పోటీ ద్వారా కాబడ్డి, కోకో మరియు వాలీబాల్ పోటీలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. క్రీడల్లో ఆడే విద్యార్థులు గెలుపోటములు సహజంగా భావించి గెలిచినవారు రాబోయే కాలంలో రాష్ట్రస్థాయి జాతీయస్థాయి , అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని భవిష్యత్తులో మన ప్రాంతానికి, మీ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఓడిపోయినవారు ఓటమిని గెలుపుకు తొలిమెట్టుగా భావించి నిరుత్సాహపడకుండా మరింత క్రీడా నైపుణ్యాన్ని వారిలో పెంపొందించుకోవాలని, లక్ష్య సాధన దిశగా కృషి చేస్తూ క్రీడారంగంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ డీ. లావణ్య , జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్ , తిలీది చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి , వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ , కౌన్సిలర్ సభ్యులు గెంట్యాల. శ్రీనివాస్ , వ్యాయామ ఉపాధ్యాయులు దేవత ప్రభాకర్ , తిరుపతి,జగన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని రెగ్యులరైజ్ చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని దేవయ్య డిమాండ్



చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు సంఘం రాష్ట్ర పిలుపుమేరకు నిరవధిక సమ్మెను కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య శాఖ విభాగంలో సమగ్రశిక్ష విభాగంలో కాంట్రాక్ట్ పద్ధతిలో నిర్వహిస్తున్న పర్మనెంట్ చేసే సమస్యలు పరిష్కరించాలి అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని పర్మినెంట్ చేసి, పే స్కేల్ అందించాలన్నారు.ప్రతి ఉద్యోగికి జీవిత బీమ 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలన్నారు. ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు పదవి విరమణ చేస్తున్న వారికి కి బెనిఫిట్స్ 25 లక్షలు అందించాలన్నారు. డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.ఈ నిరవధిక సమ్మె లో దేవయ్య, జయలక్ష్మి, రాజు, భవాని, నీరజ, సలీం, నరేందర్, శ్రీనివాస్, రవి,నగేష్, దేవరాజు, చందన్, శ్రీలత, లావణ్య, పద్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు




## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రెండు రోజులపాటు జరిగే మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. పోటీలను మండల విద్యాధికారి గంగారాం ప్రారంభించారు. మొదటిరోజు వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారి లక్ష్మణ్‌లతోపాటు ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**మీకోసం లో ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్ 100పై అవగాహన కలిగి ఉండాలని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాలకు మేరకు మంగళవారం రాత్రి గంభీరావుపేట మండల కోళ్ల మద్ది గ్రామంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలన్నారు. బ్యాంకు అధికారులమని రుణమాఫీ వస్తుందని కరెంట్ బిల్లు కట్టాలని, కేవైసీ అప్డేట్ చేయాలని, మీ పిల్లల నేరం చేశారని చెప్పి మోసం కాల్స్ చేస్తారని. వాటిని నమ్మి మోసపోవద్దని సూచించారు .మీకు తెలియని లింకులు పంపిస్తే ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లల ప్రవర్తనలో ఏమైనా మార్పులు ఉన్నాయా, ఇంటికి ఏమైనా ఆన్లైన్ ద్వారా పార్సల్స్ వస్తున్నాయా ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. యువతి యువ కులను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ , షీ టీమ్స్, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్, ఏ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి లతోపాటు పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

తంగళ్ళపల్లి,డిసెంబర్ 10,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని గూడ్స్ ఆటో యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గూడ్స్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రెడ్డి పర్శరాములు,ఉపాధ్యక్షుడు గా కందికట్ల సాయి,క్యాషియర్ బొద్దుల గణేష్,ప్రధాన కార్యదర్శిగా రంగు బాలరాజు,సహాయ కార్యదర్శిగా గౌరవేణి రాజు,యూనియన్ సభ్యులుగా మధుకర్ రెడ్డి, శివాజీ,బాలకృష్ణ,పర్శరాములు,రాజలింగం, విజయ్,ప్రశాంత్,అంజయ్య,దాస్,సందీప్,బాలు, నరసింహులు,అంజయ్య,వినయ్,విష్ణుప్రసాద్,ఎలుక పర్శరాములు తదితరులు పాల్గొన్నారు..

## ఎల్ఓసి చెక్కు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామానికి చెందిన నర్ర బాల్ రెడ్డికి మంగళవారం లక్ష పది వేల ఎల్ ఓ సి చెక్కును అందజేశారు. బాల్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందు తుండగా నేరుగా ఎల్ఓసి చెక్కును చికిత్స నిమిత్తం అందించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల అంజి రెడ్డి మాట్లాడుతూ విషయం తెలిసిన వెంటనే సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొండం కరుణా మహేందర్ రెడ్డి సహకారంతో ఎల్ఓసి చెక్కు రావడం జరిగిందని అన్నారు. ఎల్ వో సి చెక్కు మంజూరుకి కృషిచేసిన వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ఎంతో రుణ పడి ఉంటామన్నారు. ఇందుకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, దమ్మన్నపేట గ్రామ శాఖ అధ్యక్షుడు బలరాం రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

చొప్పదండి ప్రభాతవార్త :యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్ అన్నారు ఈ మేరకు పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మండల స్థాయి సీఎం కప్ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు క్రీడల్లో రాణించిన యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపట్ల ఆసక్తిని చూపాలని



కోరారు. చొప్పదండి మండల మును రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని కోరారు. మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మిసాంబయ్య మాట్లాడుతూ యువత పెడదారి పట్టకుండా ఉపయోగపడ తాయనితెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెరుమండ్ల మానసగంగయ్య గౌడ్ కొట్టెఅశోక్ మండల అభివృద్ధి అధికారి వేణుగోపాలరావు మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ ఎస్సై గొల్లపల్లిఅనూష కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డిపద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానాపురం చందు తదితరులు పాల్గొన్నారు బుధవారం రోజునమహిళకు ఆటలు పోటీలు ఉంటాయని మధ్యాహ్నం 12 గంటలకు హాజరుకావాలనిఎంపీడీవో తెలిపారు

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సినీ డైరెక్టర్



మల్యాల, ప్రభాతవార్త: ప్రముఖ దర్శకులు దసరా మూవీ డైరెక్టర్ శ్రీకాంత్ వదల ప్రొడ్యూసర్ మూర్తితో పలువురు మిత్ర బృందం మంగళవారం ప్రముఖ పుణ్య క్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వా రిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామివారికి తమలపాకులతో ప్రత్యేక అర్చనలు నిర్వహించారు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలను అందజేశారు, కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ హరిచరణ్ రావు జగిత్యాల జిల్లా వెలమ సంఘం అధ్యక్షులు ఐల్ నేని సాగర రావు, నూకపల్లి సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్ రావు గుండ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు విద్యారంగంలో రాణించాలి



చొప్పదండి, ప్రభాతవార్త: మహిళలు విద్యారంగంలో రాణించాలని ఐసిడిఎస్ గంగాధర ప్రాజెక్టు సూపర్వైజర్ శశి కిరణ్ వై అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు మహిళలు విద్యావంతులైతే చిన్నతనంలో పెళ్లిళ్లు చేయరని అన్నారు బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని శిక్ష తప్పదని హెచ్చరించారు ప్రతి ఒక్కరు బాల్యవివాహాలను రూపుమాపేందుకు కృషి చేయాలని ఈ కార్యక్ర మంలోప్రధానోపాధ్యాయులు వసునూటి శ్రీధర్సిడిఎస్ కవిత గట్టు శ్రీవాణి మాధవరావు శారద సంఘం పట్ల సురేందర్ సుంకే ఉమాదేవి మల్లికార్జున్ సిఆర్పిలు సురేందర్ రమేషులు పాల్గొన్నారు.

## ఒలంపిక్స్‌లో కప్ సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర ప్రభాతవార్త : రానున్న ఒలంపిక్స్ క్రీడల్లో తెలంగాణ క్రీడాకారులు కప్ సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈమేరకు గంగాధర మండల కేంద్రంలో లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు .రాష్ట్ర ప్రభుత్వం క్రీడా యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. అందుకే ముఖ్యమంత్రి సీఎం కప్ పేరుతో క్రీడలను గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర సింగల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, గంగాధర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో రామ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య ,సత్తు కనుకయ్య, పడాల రాజన్న,బుర్గు గంగన్న,జాగిరపు శ్రీనివాసరెడ్డి ,రోమాల రమేష్ ,గునుకొండ బాబు ,గుజ్జుల బాపురెడ్డి ,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




రామడుగు ప్రభాతవార్త :రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా నిలుస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు పేదింటి ఆడబిడ్డల పెళ్లి కోసం ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేస్తుందని అన్నారు ప్రజలు ఏ అవసరం ఉన్న తనను నేరుగా సంప్రదించాలని సూచించారు సందర్భంగా 20 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్దిదారులకు 70 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల తిరుపతి ముదిరాజ్ పిఏసిఎ చైర్మన్ మురళీకృష్ణారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉపుల అంజనీ ప్రసాద్ కరీంనగర్ జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు పులి ఆంజనేయులు గౌడ్ జడ్పీ కో ఆప్షన్ శుక్రుద్దీన్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస గౌడ్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి కాడే శంకర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు కర్ణ శీను బాలా గౌడ్ రాజలింగు పోచయ్య మాణిక్యం డైరెక్టర్ మేకల స్వామి బాబు బాపు రాజ్ వీరయ్య అంజయ్య సత్యం శంకర్ వన్నారం సోషల్ మీడియా కోఆర్డినేటర్ పురేల భరత్ భువన్ కుమార్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు గణిత ప్రతిభ పాటవ పోటీలు

చొప్పదండి ప్రభాతవార్త : చొప్పదండి మండల కేంద్రంలోని మండల విద్యాధికారి కార్యాలయంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యార్థులకు గణిత ప్రతిభ పోటీలను నిర్వహించారు ఈ పోటీలను తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు పాఠశాలకు ముగ్గురు విద్యార్థులు హాజరయ్యారు మొత్తం 27 మంది విద్యార్థులు ప్రతిభా పరీక్ష రాశారు వీరిలో విజయతలను ప్రకటించారు విజేతలకు చొప్పదండి పట్టణానికి చెందిన హిమ వాణి ట్రేడింగ్ కంపెనీ యాజమాని పాత శ్రీనివాస్ విద్యార్థులకు తన సొంత ఖర్చులతో బహుమతులను అందించారు వీటిని మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి విద్యార్థులకు అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గణిత ఫోరం అధ్యక్షులు కానుగంటి రాజమోళి తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మల్యాల,ప్రభాతవార్త : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు, మల్యాల మండల కేంద్రంలో మంగళవారం రూ, 44 లక్షల 59 వేల 832 విలువచేసే 29 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులతో పాటు, పలువురు అనారోగ్యంతో ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేసుకున్న149 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిరుపేదలకు అండగా ఉంటామని, ఎవరికి ఏ ఆపద వచ్చినా తనను నేరుగా సంప్రదించాలని కోరారు, కార్యక్రమంలో తహసిల్దార్ మునిందర్, ఎంపీడీవో స్వాతి, కాంగ్రెస్ నాయకులు ఆదిరెడ్డి, రామలింగారెడ్డి, ఆనందరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్, సతీష్ రెడ్డి, శనిగరం తిరుపతి, అనిల్, వినయ్, సంజీవ్ , ప్రవీణ్ ,హరినాథ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు,

## యువత సన్మార్గంలో ప్రయాణిస్తే ఉజ్వల భవిష్యత్తు :ఎక్సైజ్ రూరల్ ఎస్సై



రామడుగు ప్రభాతవార్త : నేటి యువత సన్మార్గంలో ప్రయాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయభాస్కర్ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తుపదార్థాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నేటి యువత మత్తుపదార్థాలకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు .విద్యార్థులు మంచి అలవాట్లను అలవాటు చేసుకుంటే విద్యారంగంలో రాణించడంతోపాటు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అన్నారు మత్తు పదార్థాలను తీసుకోవడం వలన మానసికంగా శారీరకంగా ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొనడంతో పాటు ఎన్నో సమస్యలు ఉత్పన్నమవుతాయని అన్నారు .ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సూచన మేరకు విద్యలో రాణించి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాలను సేవించడం వలన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వారికి 20 రోజుల నుండి 20 సంవత్సరాల వరకు కూడా శిక్షలు విధిస్తారని అన్నారు. విద్యార్థులు యువత సన్మార్గంలో ప్రయాణించి మంచి భవిష్యత్తును అనుభవించాలని కోరారు ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాన్షియస్నెస్ క్లబ్బును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఎక్సైజ్ సిబ్బంది అనిల్ స్వప్న శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరము: ఏసి డిపిఓ నర్సింగరాణి



రామడుగు ప్రభాతవార్త : బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏసి డిపిఓ నర్సింగరాణిఅన్నారు ఈ మేరకు రామడుగు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలన లో పాల్గొని మాట్లాడారు మహిళలు విద్యారంగంలో రాణించాలని సూచించారు చిన్న వయసులో వివాహాలను చేసుకోవడం వలన ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటారని అన్నారు ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే వెంటనే తమకు సమాచారాన్ని అందించాలని కోరారు లేకుంటే హెల్ప్ లైన్ డిస్క్ ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పద్మజ ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ రమాదేవి మహిళా సాధికారిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ శైలజ అంగన్వాడీ టీచర్స్ వసుమతి లలిత అంజని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ మండల పోటీలకు విద్యార్థులు ఎంపిక



మల్యాల,ప్రభాతవార్త : వాముండల కేంద్రంలోని బాలుర పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ పోటీల లో ప్రతిభ కనబరిచిన 19 మంది విద్యార్థులు ఈనెల 11, 12 తేదీలలో తాటిపల్లి లోని బాలికల గురుకుల పాఠశాలలో జరిగే మండల స్థాయి వాలీబాల్ , ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుపమ తెలిపారు, ఈ సందర్భంగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు విశ్వప్రసాద్ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రజిత ఉపాధ్యాయులు అభినందించారు

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



మల్యాల,ప్రభాతవార్త; బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం మల్యాల మండల కేంద్రం లోని తెలంగాణ తల్లి విగ్రహానికి బి, ఆర్,ఎస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు, కార్యక్రమం లో బి ఆర్ ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, మాజీ సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి రౌతు రవి వర్మ మాజీ సింగిల్ విండో చైర్మన్లు అడవాల సురేష్ అనిల్ రెడ్డి నాయకులు మిట్టపల్లి దశరథం, శ్రీనివాస్ గౌడ్ బెజ్జంకి చిన్న దుర్గయ్య, వొళ్ళల మల్లేష్ గౌడ్, దేవరాజం ,రాజమల్లు ,లక్ష్మణ్ రాజేందర్ ,సంతోష్ ,అరుణ్, మహేష్ గౌడ్, గుండేటి రవి తేజ, సంతోష్ ,రవి, కాలికంటి స్వామి గౌడ్, రూపేష్ ,చందు, హనుమంతు, గంగారం పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రపంచ వేదికపై ప్రసంగించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాత వార్త:జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ వేదికపై ఉపన్యాసాలను ఇవ్వాలని, ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను టి.ఈ.డి "స్టూడెంట్స్ టాక్" కార్యక్రమానికి పంపేందుకుగాను జిల్లా విద్యాశాఖ, పారమిత విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యం లో జిల్లా స్థాయి ఎంపిక కార్యక్రమం మంగళవారం పద్మనగర్ లోని పారమిత పాఠశాలలో నిర్వహించారు. జిల్లాలోని 176 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 345 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 40 మంది ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్నారు. వారి నుండి ఇద్దరిని ఎంపిక చేసి ప్రపంచ స్థాయి టెడ్ ఎడ్ ఉపన్యాసానికి పంపించనున్నారు.



ఎంపికకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఈ శిక్షణ ప్రభుత్వ విద్యార్థులకు భవిష్యత్తులో మంచి మార్గం చూపుతుందన్నారు. ఉపాధి, ఉద్యోగ సాధనకు భావవ్యక్తీకరణ చాలా ముఖ్యమన్నారు. టెడ్ వేదికపై కరీంనగర్ ప్రభుత్వ విద్యార్థి సత్తా చాటి జిల్లాలోని 57 వేలా మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. తద్వారా భవిష్యత్తులో జరగబోయే పోటీలకు మరింతమంది ముందుకు వస్తారని సూచించారు. గత ఆరు సంవత్సరాలుగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివి ఆపేసిన విద్యార్థులందరికీ పరీక్ష రాయించామని తెలిపారు. అందులో 80 శాతం మంది ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్య అభ్యసిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఉపన్యాసాలను విని వారికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, పారమిత విద్యాసంస్థల చైర్మన్ ప్రసాదరావు, గంగాధర మండల విద్యాధికారి ప్రభాకర్ రావు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త:** మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధి కి రూ. 100 కోట్ల రూపాయలతో చేపట్టనున్నట్టు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో నియోజకవర్గంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులే కాకుండా కొత్త పనులకు నిధుల మంజూరు, పెండింగ్ పనుల పూర్తి చేయించాలని కోరుతూ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఎమ్మెల్యే కవ్వంపల్లి వినతిపత్రం అందజేశారు. మానకొండూర్ నియోజకవర్గం పలు గ్రామ ల్లో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు విడుదల చేయాలని, గతంలో మంజూరై పెండింగ్ లో ఉన్న పనులతోపాటు కొత్త పనులకు నిధులు మంజూరు చేయాలని ఏమ్మెల్యే మంత్రిని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులు,అందుకు అవసరమైన నిధులు అంశాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సుదీర్ఘంగా చర్చించారు. మానకొండూర్ నియోజకవర్గంలో గతంలో మంజూరైన పనులు చాలావరకు అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని, ఆ పనులను వెంటనే చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసి వాటిని పూర్తి చేసేలా చూడాలని మంత్రిని కోరారు. మానకొండూర్ నియోజకవర్గంలో వర్షాకాలంలో కాజ్ వే లపై వరద నీరు ప్రవహించి చాలా గ్రామాలకు, మండలాలకు రాకపోకలు సాగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. వర్షా కాలంలో ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని హై లెవెల్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిస్తూ మొదటి దశలో 100 కోట్ల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అంతేకాకుండా పెండింగ్ పనులు పూర్తి చేసేలా అధికారులతో మాట్లాడుతానని మంత్రి కోమటిరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఇల్లంతకుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి వెంకటరమణారెడ్డి ఉన్నారు.

## పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై సమావేశం

**కరీంనగర్,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పంచాయతీ ఎన్నికల సన్నద్ధతకు సంబంధించి ఈనెల 7న ఓటరు జాబితా ప్రదర్శించామన్నారు. 15 మండలాల పరిధిలో మొత్తం ఓటర్లు 5,35,246 ఉండగా అందులో పురుషులు 2,60,889 కాగా మహిళలు 2,74,346 ఉన్నట్లు వెల్లడించారు. జిల్లాలో 323 గ్రామ పంచాయతీలు, 320 గ్రామాల్లో 3,000 వార్డులు ఉన్నాయన్నారు. వార్డుకో పోలింగ్ స్టేషన్ చొప్పున, 3026 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. నిబంధనల ప్రకారం 650 మంది ఓటర్లు దాటిన వార్డులో అదనంగా మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. చింతకుంట, బొమ్మకల్ గ్రామాల్లోని వార్డుల్లో అదనంగా పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్లు ప్రభుత్వ కార్యాలయాల్లోనే ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ భవనాలు లేని చోట రాజకీయ నేపథ్యం లేని వారి ప్రైవేటు భవనాల్లో పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా డీపీఓ రవీందర్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ డబుల్ ఓట్లను తొలగించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రామడుగు మండలం వెలిచాల పంచాయతీలోని గుడ్డేలుగులపల్లిలో, కొత్తపల్లి మండలం నాగులమల్యాల పంచాయతీలోని కొత్త కొండాపూర్ లో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. దివ్యాంగులు, ఓటర్లు ఇబ్బంది పడకుండా పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాడెపు మోహన్ (కాంగ్రెస్), సత్తినేని శ్రీనివాస్ (బీఆర్ఎస్), నాంపల్లి శ్రీనివాస్ (బీజేపీ), వాసుదేవరెడ్డి (సీపీఐ(ఎం)), కల్ల పెల్లి రాజేందర్ (బీ ఎస్పీ), మహమ్మద్ అఖిల్ ఫిరోజ్ (ఎంఐఎం), కల్యాడపు ఆగయ్య (టీడీపీ) పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

### బిజెపి నాయకుడు సుగుణాకర్ రావు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేట్ ముందు తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు బిజెపి సీనియర్ నాయకుడు పి. సుగుణాకర్ రావు, మంగళవా రం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం 13/09/2023 న హన్మకొండ లో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖ లోని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల అందరిని రెగ్యులర్ చెయ్యాలన్నారు.. ఆ లోపు తక్షణమే పే స్కెల్ అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాలుగా అతితక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురి అవుతున్నారన్నారు..

## పేదల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** పేద ప్రజల న్యాయమైన డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. విద్య, వైద్య, ఉపాధి, ఇండ్లు, భూమి డిమాండ్ల సాధనకై ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం రోజున చిగురుమామిడి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసి పేద ప్రజలందరికీ విద్యా వైద్యం ఉపాధి ఇండ్లు భూమి డిమాండ్ల సాధనకై గత నెల నవంబర్ 20 తారీకు నాడు చిగురుమామిడి తహసిల్దార్ కి వినతిపత్రం అందించామని అన్నారు. రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదన్నారు.స్పందన రాని కారణంగా నిరాహార దీక్షలు చేపట్టినట్టు వారు తెలిపారు. ప్రతి గ్రామంలో అత్యధిక సౌకర్యాలతో స్కూలు కాలేజీ, ఆస్పత్రి నిర్మించాలి, యువతకు ఉపాధి కల్పించాలి, అర్హులైన వారందరికీ నీటి వసతి ఉన్న ఎకరం భూమి ఇవ్వాలి. 200 గజాల్లో నాలుగు గదుల ఇల్లు నిర్మించాలి. ఈ ఐదు డిమాండ్ల పట్ల ప్రభుత్వం స్పందించేంతవరకు ప్రజల్ని చైతన్య పరుస్తూ పోరాటం చేస్తామని తెలిపారు. రిలే నిరాహార దీక్షలకు నాయి బ్రాహ్మణ సంఘం మండల కోశాధికారి నీలికొండ బిక్షపతి, పలువురు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాళ్ల నరేష్, చిగురుమామిడి మండలం నాయకులు జిల్లాల నవీన్, జిల్లాల సురేష్, ఏనగందుల అనిల్ కుమార్, మాతంగి అనిల్ , మేకల లింగయ్య తదితరులు పాల్గొన్నారు. పెరిగిన నిత్యావసర ధరల వలన ఇబ్బంది పడుతున్నారని, భారత దేశ అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చెయ్యాలని ఆయన డిమాండ్ చేశారు.

## సుడా చైర్మన్‌ను సన్మానించిన వాకర్స్



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ మానేర్ డ్యాం కట్టపై ప్రతి రోజు వందల మంది వాకర్స్ వాకింగ్ చేస్తారు. ఉదయం వాకింగ్ కు వచ్చే వారికి కట్టపై లైట్లు వెలుగక పోవడం వల్ల చీకటిలో వాకింగ్ చేసే పరిస్థితి ఉండేది కాదు..ముళ్ళ పొదలు పెద్ద పెద్ద చెట్లు పెరగడం వల్ల పాములు క్రిమి కీటకాలు కనిపించేవి వీటన్నిటితో వాకర్స్ తీవ్ర ఇబ్బందులు పడ్డారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పది హేను రోజుల క్రితం అన్ని వాకింగ్ ప్రదేశాలకు వెళ్ళి సమస్యలు తెలుసుకున్నారు.మానేర్ వాకర్స్,లేక్ వాకర్స్,శ్రీ వేంకటేశ్వర కాలని వాకర్స్ వారి సమస్యలు చెప్పుకోగా వెంటనే అధికారులతో మాట్లాడి చెట్లు కొట్టించడమే కాకుండా లైట్ల సమస్యను కూడా పరిష్కరించారు.సమస్యలు పరిష్కారమైనందున సంతోషంగా మానేర్ వాకర్స్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిని,మంగళవారం సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# అల్ఫోర్స్ ముగిసిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఎంపిక పోటీలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** నెట్ బాల్ క్రీడా చాలా ప్రాముఖ్యమైనదని, అభివృద్ధి చెందిన దేశాలలో ఆ క్రీడకు చాలా క్రేజ్ ఉన్నదని కరీంనగర్ జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తో కలిసి,మంగళవారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ ప్రాంగణంలో గత రెండు రోజులుగా మార్గదర్శకంగా నిర్వహిస్తున్నటువంటి 68 ఎస్.జి.ఎఫ్ రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడల ద్వారా శారీరిక ధృడత్వం పెరుగుతుందన్నారు. మానసిక ఉల్లాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. క్రీడలలో పాల్గొనే వారికి చాలా అవకాశాలు లభించడమే కాకుండా శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా ఉంటారని చెప్పారు. దేశంలో సైతం నెట్ బాల్ కు చాలా ప్రత్యేకత ఉందని ఈ క్రీడలో పాల్గొనేవారు వారికి చాలా



అవకాశాలు లభిస్తాయనీ చెప్పారు.ముఖ్యంగా ఈ క్రీడలలో సమన్వయం గురించి తెలుసుకుంటామని చెప్పారు. అనంతరం అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అనేక క్రీడా పోటీలు నిర్వహిస్తూ వివిధ స్థాయిల లో నిర్వహింపబడే పోటీలకు ఎంపిక చేస్తూ వారికి కావలసినటువంటి వనరులను కల్పిస్తూన మని చెప్పారు. విజయమే లక్ష్యంగా నిపుణుల తో శిక్షణ ఇప్పిస్తున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో అద్భుతంగా రాణిచ్చినటువంటివారు రాష్ట్రస్థాయిలోనూ అదే ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలని సూచించారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అనేక నిధులు వెచ్చిస్తు న్నారని విద్యార్థులందరూ ఈ అవకాశాలను సద్వి నియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని కోరారు. పాఠశాలలో నెట్ బాల్ ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలను చాలా అద్భుతంగా నిర్వహించడం హర్షించ దగ్గ విషయమని తెలిపారు. సహకరించి న జిల్లా యంత్రాంగానికి, ప్రతినిధులందరికీ ధన్య వాదాలు ఆయన తెలియజేశారు.పోటీలలో అండర్ 14 బాలుర ఓవరాల్ ఛాంపియన్ లో రెండో స్థానంలో ఖమ్మం, మూడో స్థానంలో హైదరాబాద్, బాలికల విభాగంలో కరీంనగర్ బృందం రెండో స్థానం కైవసం చేసుకోగా విజేత లందరికీ వారు శుభాభినందనలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి లోనూ అసమానను ప్రతిభనుకనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని అభినందించారు.

## మావోయిస్టు నేత మల్లన్నకు.. మహా నివాళులు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు ఈ నెల 1వ తేదిన చెల్పాక అటవి ప్రాంతంలో మృతి చెందిన విషయం విధితమే. ఆయన మృతదేహం సోమవారం ఆయన స్వగ్రామం పెద్దపల్లి జిల్లా రాణాపూర్‌కు చేరుకోగా, కుటుంబీకులు, గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రిసిటీ రాష్ట్ర ఇంచార్జి, సీనియర్ కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్, ఎమ్మార్పిఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రాంచ oద్రం మంగళవారం రాణాపూర్‌లోని మల్లన్న ఇంటికి వెళ్లి, మల్లన్న చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేత తిప్పారపు సంపత్ మాట్లాడుతూ అణగారిన ప్రజల కోసం 30ఏళ్ల ప్రజ ఉద్యమంలో ప్రజల పక్షాన నిలబడి, ఎన్నో పోరాటాలు చేసి, ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన మావోయిస్టు రాష్ట్ర నేత ఏగోలపు మల్లయ్య మృతి పేద జీవులకు తీరనిలోటన్నారు. వారం రోజుల క్రితం ములుగు జిల్లా వాజేడు ప్రాంతంలో ఏడుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందడం దూరదృష్టకరమన్నారు. మల్లన్న జన్మనిచ్చిన తల్లిదండ్రులను, భార్య, పిల్లలను వదిలి ప్రజల కోసం పోరుబాట పట్టి, ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహానీయుడని, ఏగోలపు మల్లయ్య త్యాగ నిరతని తిప్పారపు సంపత్ కొనియాడారు. తెలంగాణ, చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఆదివాసీ ప్రజలకు ఏగోలపు మల్లయ్య ఒక దేవుడిలా ప్రజలు చూసుకునేవారని, మల్లయ్య గిరిజన హక్కుల కోసం అటవి



ప్రాంతం అక్కడ లభించే వనరులు గిరిజన ఆదివాసీలకే చెందాలని, మల్లయ్య చేసిన పోరాటాలు అక్కడ ఆదర్శనీయమన్నారు. శోకసముద్రంలో మల్లయ్య భార్య మీణక్క, ఆయన కూతురిని కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, ఆ కుటుంబానికి రెండు క్వింటాళ్ల బియ్యం కొనివ్వడం జరిగింది. మల్లయ్య కూతురిని ఉన్నత చదువులు చదివించాలని, కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ నేత తిప్పారపు సంపత్ మనోధైర్యానిచ్చారు. ఆర్‌ఎస్‌యు (రాడికల్ స్టూడెంట్ యూనియన్)లో సభ్యునిగా ప్రస్థానం మొదలుకుని, అంచలంచెలుగా ప్రజా పోరాటంలో ముందుకు సాగి, రాష్ట్ర స్థాయికి ఎదిగిన మల్లయ్య ఎదురుకాల్పుల్లో మృతి చెందడం, ఆదివాసీ గిరిజనులతో పాటు తెలంగాణ ప్రాంత బడుగు వర్గాల ప్రజలకు ఎంతో తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ పోరహక్కుల సంఘం నాయకులు గడ్డం సంజీవ్, టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ జీడి రవితేజలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# హాకీ ఆటలో ఢిల్లీపై తెలంగాణ విజయం

### గట్టెక్కించిన హుజురాబాద్ క్రీడాకారిణీ మిథున..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారత దేశంలోని అనేక రాష్ట్రాల నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని, మందోసర్ స్టేడియంలో మంగళవారం ఉదయం జరిగిన 68 జాతీయ స్థాయి ఎస్‌జిఎఫ్ హాకీ టోర్నమెంట్‌లో, తెలంగాణ జట్టు ఢిల్లీ జట్టుపై తెలంగాణ క్రీడాకారిణీలు 2-0 తో విజయం సాధించారు. ఈ విజయంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన నిమ్మటూరి మిథున, వర్షితలు చేరోక గోల్ చేసి, తెలంగాణ టీంను గట్టెక్కించారు. ఈ ఫైనల్ ఆటలో కీలకపాత్ర పోషించిన మిథున, వర్షితలను కోచ్ వేముల రవికుమార్, మేనేజర్ శ్రీనివాస్‌లు అభినందించారు. ఇటీవల హుజురాబాద్‌లో జరిగిన జాతీయ హాకీ పోటీలలో నిమ్మటూరి మిథున, వర్షితలు రాష్ట్ర స్థాయిలో అండర్-14 బాలబాలికల హాకీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి, 29-30, ఒక గోల్ తేడాతో ఫైనల్ మ్యాచ్‌లో నిజామాబాద్ టీంపై, కరీంనగర్ టీంను గెలిపించిన నిమ్మటూరి మిథున, మాటూరి ఆవిష్యల ప్రతిభలను గుర్తించిన రాష్ట్ర హాకీ నిర్వాహకులు, జాతీయ స్థాయి హాకీ పోటీలకు



పంపడంతో తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చారు. హాకీ టీంలో కీలకపాత్ర పోషించిన కోచ్ వేముల రవికుమార్‌ను గెలుపొందిన మిథున, వర్షితలకు హుజురాబాద్ హాకీ టోర్నమెంట్ అధ్యక్షులు తోట రాజేం ద్రప్రసాద్, కరీంనగర్ హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, సెక్రటరి ఉమామహేశ్వర్‌లతో పాటు హుజురాబాద్ ప్రాంత క్రీడాకారులు మిథున, వర్షితలకు శుభాకాంక్షలు తెలిపారు.

## హుజురాబాద్, జమ్మికుంటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు పిలుపుమేరకు మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలలో తెలంగాణ తల్లి విగ్రహానికి, చిత్రపటానికి బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆదేశాల మేరకు కొలిపాక శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గంధె రాధిక శ్రీనివాస్, ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఇరుముల్ల రాణి సురేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో హుజురాబాద్‌లో తెలంగాణ స్థూపం వద్ద, తెలంగాణ చిత్రపటానికి పాలాభిషేకం చేయగా, జమ్మికుంటలో అమరవీరుల స్థూపం వద్ద తెలుగు తల్లి చిత్రపటానికి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర కార్యదర్శి హరీష్ వర్మ అప్పని, జవాజీ అనిల్‌ల ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలు అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అని చెప్పుకునే అర్హత వారికి లేదన్నారు. రాష్ట్రంలో ప్రజలు పాలన మార్పు కోరుకున్నారని, తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చాలని కోరుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష నిర్వర్యం చేసి, లక్షల మంది ఆడపడుచులను రాష్ట్రంలో పేదరికానికి నిదర్శనంగా, తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీర్చిదిద్దడాన్ని



తీవ్రంగా ఖండిస్తున్నామని బండ శ్రీనివాస్, గంధె రాధిక, ఇరుముల్ల రాణిలు పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచులకు అత్యంత కీలకమైన బతుకమ్మ పండుగ చిహ్నాన్ని లేకుండ చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలపై ఉన్న చిత్తశుద్ధి బయటపడిందన్నారు. హుజురాబాద్, జమ్మికుంటలో ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు ప్రభుత్వానికి, రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఐలయ్య, వర్దినేని రవీందర్‌రావు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బిఆర్ఎస్‌వి నాయకులు వొల్లాల శ్రీకాంత్, చింతల కౌశిక్, అజయ్, పాతకాల అజయ్, ప్రవీణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కేసీఆర్ ను విమర్శించే స్థాయి ఝాన్సీ రాణికి లేదు

కమలాపూర్, ప్రభాత వార్త:

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మద్యం తాగి పడుకొని దీక్ష చేస్తే తెలంగాణ రాలేదని విమర్శించే స్థాయి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్ కి లేదని కమలాపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకులు మహమ్మద్ దుర్గేష్ అన్నారు. సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కమలాపూర్ బస్టాండ్ వద్ద తెలంగాణ ఉద్యమ సమయంలో వీరు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి, సోనియాగాంధీ మెడలు వంచి తెలంగాణ తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పదవులు కాపాడుకోవడం కోసం తప్పుడు విమర్శలు చేయడం సబబు కాదన్నారు.. శ్రీధర్, పల్లపు సాంబయ్య, జీడి వెంకటేష్, అకినపల్లి ప్రశాంత్, మాట్ల రాజ్ కుమార్, మాట్ల దినేష్, జీడి వినయ్, ఎల్కటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఈ మూడు మాసాలు చదువు పై శ్రద్ధ తీసుకోవాలి

### ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:



విద్యార్థులు కష్టపడి ఈ మూడు మాసాలు చదువు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి సూచించారు. వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు, అధ్యాపకుల సమావేశం మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ కే. రాజు రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, వీణవంక ఎస్ఐ తోట తిరుపతి, ట్రైనీ ఎస్ఐ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఐఈఓ మాట్లాడుతూ... ఇంటర్ విద్య డైరెక్టర్ ఆదేశానుసారంగా రాష్ట్రంలోని ప్రతి జూనియర్ కళాశాలలో పేరెంట్స్, అధ్యాపకుల సమావేశాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు వారి పురోగతి గురించి యాక్షన్ ప్లాన్స్ తయారు చేయడం జరిగిందని, ప్రతి విద్యార్థి ఈ మూడు మాసాలు కష్టపడితే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. కళాశాలకు రాని విద్యార్థులను సైతం కళాశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, తల్లిదండ్రులు కళాశాలకు విద్యార్థులను పంపించాలని సూచించారు. విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చే ఉచిత విద్య సదుపాయాలను ఉపయోగించుకోవాలని అన్నారు. సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని అన్నారు. వీణవంక ఎస్ఐ తోట తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులను అర్థం కాని విషయాలను అడిగి తెలుసుకోవాలని, మాదకద్రవ్యాలకి, గంజాయి కి దూరంగా ఉండాలని, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, చెడు అలవాట్లకు బానిసైనచో జీవితం దుర్భరం అవుతుందని, తల్లిదండ్రులు కన్న కలలను వమ్ము చేయవద్దని విద్యార్థులకు హితవు పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, కళాశాలకు ప్రతిరోజు సకాలంలో హాజరుకావాలని, కళాశాలలో బోధించే పాఠాలను చదవాలని, ఉన్నతమైనటువంటి మార్గాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గ్రంథ పాలకుడు ఎన్. రామ్ మోహన్, సిహెచ్ భాస్కర్, కత్తెరసాల రవీందర్, శైలజ, స్వప్న, శోభన్ బాబు, జైపాల్ రెడ్డి, కల్పన, సుమలత, కరుణ, విద్యా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు కళాశాల అధ్యాపకేతర సిబ్బంది జమీల్, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన వితరణకు రెండు వసంతాలు పూర్తి...

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం(బొమ్మల గుడి)లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యాన్నదానం వితరణ కార్యక్రమం నిరంతరాయంగా నిర్వహిస్తూ 12.12.2024 నాటికి రెండు వసంతాలు పూర్తి అవుతుంది. నిత్య అన్నదాన కార్యక్రమానికి అన్నపూర్ణ సేవా సమితికి ఈ రెండు సంవత్సరాల కాలంలో సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో బొమ్మల గుడి అభివృద్ధికి సహకరించిన దేవాలయం ట్రస్టీలైన కొండూరు కుటుంబ సభ్యులకు, దాతలకు అన్నపూర్ణ సేవా సమితి తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుండి కూడా శివాలయంలో జరుగుతున్న నిత్యాన్నదానానికి దాతలు సహకరించాలని, వారికి విశ్వేశ్వర స్వామి కృప కటాక్షాలు కలగాలని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు కోరారు.



# కాంగ్రెస్ ఏడాది పాలనలోనే విసిగిపోయిన తెలంగాణ ప్రజలు

**- బిజెపితో నేరుగా పోటీల్లో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రతీ సారి ఓటమి**
**- మాయ మాటలు మాయలోళ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు**
**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది పాలనలో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 అబద్ధాలు, 66 మోసాల పేరుపై బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక జెండా చౌరస్తా వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాన తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిగా నిర్వహిస్తున్న పాలనను ప్రజల ముందు ఎండగట్టేం దుకే బిజెపి ఉద్యమి స్తోందని అన్నారు. కేంద్రంలో విపక్షాలన్ని ఏకమైనప్పటికీ మూడోసారి మోడీని గెలిపించారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఓట్ల శాతం భారీగా పెరిగిందని, 13 రాష్ట్రాల్లో సంపూర్ణ మెజారిటీతో అధికారంలో ఉందని, మరో 6 రాష్ట్రాల్లో ఎన్డీఎ అధికారంలో ఉందని, దేశ వ్యాప్తంగా మొత్తం 19 రాష్ట్రాల్లో బిజెపిదే అధికారమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పరాన్నజీవని, ఇతర పార్టీల బలహీనతలే కాంగ్రెస్ బలమని ఘాటుగా విమర్శిస్తూ బిజెపితో నేరుగా పోటీలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రతి సారి ఓటమి చెందిందని, ప్రాంతీయ పార్టీల సహకారంతోనే కాంగ్రెస్ గెలుస్తూ ఉంటుందన్న విషయాన్ని సిఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకో వాలని అన్నారు. తెలంగాణ సంపూర్ణాభివృద్ధి, మంచి భవిష్యత్ బిజెపితోనే సాధ్యమని, తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బిజెపి అధికా రంలోకి రావడం ఖాయమని అన్నారు. తెలంగాణలో 12వేలు ప్రతి ఆటో డ్రైవర్‌కు ఇస్తామని మోసం చేశారని, విద్యా భరోసా కార్డు హామీ ఏమైందని, నిరుద్యోగులకు భృతి చెల్లించడం లేదని, రైతులకు ఇస్తామన్న 15వేలు ఏమైదని, కౌలు రైతులకు 12వేలు ఎప్పుడిస్తారని, మహిళలకు ప్రతి నెల 2500 రూపాయలు ఇస్తామని ఇప్పటికీ ఇవ్వలేదని, షాదిముబారక్ ఒక తులం బంగారం, లక్ష రూపాయల నగదు ఎక్కడని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, నాయకులు గొట్టి ముక్కుల సురేష్ రెడ్డి, శీలారపు పర్వతాలు, కాసిపేట శివాజీ, లావణ్య, ఊళ్లే తిరుపతి, ఎర్రోళ్ల శ్రీకాంత్, తంగేడ రాజేశ్వర రావు తదితరులున్నారు.

# సమష్టి కృషితో ప్రగతి పథంలో సింగరేణి

**- సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సమష్టి కృషితో ప్రగతి పథంలో సింగరేణి నడుస్తుందని, మల్టీడిపార్ట్‌మెంట్ టీం సభ్యులు ఉద్యోగుల విలువైన సూచనలు, సలహాలు పరిగణలోకి తీసుకొని సింగరేణికి నిర్దేశించిన లక్ష్యాల సాధనకు అంకిత భావం, సమష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుకుంటూ సంస్థను ముందుకు తీసుకెళ్దామని సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య సచించారు. సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 సిహెచ్‌పిలో మల్టీ డిపార్ట్‌మెంటల్ టీం సభ్యుల సమావేశం మంగళ వారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హా జరయ్యారు. 2024-25లో కం పెనీ ఉత్పత్తి, ఉత్పా దకత, బొగ్గు రవాణా, 2025-26 సంవత్స రంలో కంపెనీ లక్ష్యాలు, భూగర్భ గనుల యంత్రాల విని యోగం, ఉపరితల గనుల భారీ యంత్రాల విని యోగం, సింగరేణిలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్ర మాలు, కంపెనీ భవిష్యత్ ప్రణా ళికలు, ముం దున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలను సాధించడానికి మనమేం చేయాలనే అంశాలపైన మల్టీ డిపార్ట్‌మెంటల్ టీం సభ్యులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉద్యోగులకు వివరించి, ఉద్యోగల నుంచి వారి అభిప్ర యానాలు, సలహాలు, సూచనలు తీసుకున్నారు. సిహెచ్‌పిలలో పని చేస్తున్న ఉద్యోగులు బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటించడం వల్ల మాత్రమే సంస్థకు లాభాలు వస్తాయని, భూగర్భ గనులు, ఉపరితల గనులలో ఉత్పత్తి చేసిన బొగ్గును సిహెచ్‌పిలలో మట్టి, బండలు లేకుండా చేసి నాణ్యతతో సమయా భావం లేకుండా వినియోగదారులకు అందించే విధంగా ఉద్యోగులు కృషి చేయాలని అన్నారు. అనంతరం రక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈసమావేశంలో ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, మల్టీ డిపార్ట్‌మెంట్ సభ్యులు ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, ఎస్‌ఓటూజిఎం ఎం.రాముడు, డిజిఎం పర్సనల్ ఎస్.అనిల్ కుమార్, డిజిఎం (ఐఈ) మురళీకృష్ణ తదితరులున్నారు.

# ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షితమైన ప్రయాణం

**- శబరిమలకు అద్దె ప్రాతిపదికన బస్సులు**
**- గోదావరిఖని డిపో మెనేజర్ నాగభూషణం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని గోదావరిఖని డిపో మెనేజర్ నాగభూషణం అన్నారు. యైటింక్లయిన్‌కాలనీలో అయ్యప్ప భక్తులతో మంగళవారం ఆయన మాట్లాడారు. ఆర్టీసీ బస్సుల్లో నిష్ణాతులైన డ్రైవర్లు ఉంటారని, వారు ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తారని అన్నారు. శబరి మల దర్శనం కోసం వెళ్లే స్వాములు, భక్తులు ఆర్టీసీ బస్సులను ఆశ్రయించడమే శ్రేయస్కరమని తెలిపారు. శబరిమల దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం గోదావరిఖని, పెద్దపల్లి నుంచి ఆర్టీసీ వారు మండల పూజకు, జ్యోతి దర్శనానికి అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ, ఎక్స్ ప్రెస్ బస్సులను నడిపేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇందులో మండలమునకు 6 రోజులు, 12 యాత్రలు, 4 రాష్ట్రాలకు సూపర్ లగ్జరీ బస్సు నడుపటం జరుగుతుందని, మొత్తం 3300 కిలోమీటర్లు ప్రయాణ దూరం ఉంటుందని, అద్దె 2,07,900 రూపాయలని తెలిపారు. అదేవిధంగా మండలము, జ్యోతికి 6 రోజులు, 11 యాత్రలు, 4 రాష్ట్రాలకు సూపర్ లగ్జరీ బస్సు నడుపటం జరుగుతుందని, మొత్తం 3300 కిలోమీటర్ల ప్రయాణ దూరం ఉంటుందని, అద్దె 2,07,900 రూపాయలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9908138036, 7382847427 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెనేజర్ గీత కృష్ణ, సిబ్బంది ఎస్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

# స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో ఘనంగా కౌశిక హరి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్షులు కౌశిక హరి జన్మదిన వేడుకలను పెద్దపల్లిలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో ముత్యం లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌశిక హరి జన్మదిన కేక్‌ను కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కౌశిక హరి ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి పవన్ ఎడ్డి, లవన్‌కుమార్, శ్రీనివాస్, క్రాంతి, బాలు, కన్న స్వామి, క్రాంతి కుమార్ తదితరులున్నారు.

# గోదావరిఖనిలో పండుగ సాయన్న వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజావీరుడు, తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి, పాలమూరు ముద్దు బిడ్డ పండుగ సాయన్న ముదిరాజ్ వర్ధంతిని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలం గాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్, ముదిరాజ్‌లు, బిసి కులాల ఐక్య వేదిక నాయకులు పండుగ సాయన్న ముదిరాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగ సాయన్న ఆశయ సాదనలో ముదిరాజులు, బిసి, బడుగు, బలహీన వర్గాలు ఐక్యతగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా నాయకులు దబ్బెట శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి శివయ్య, పిడుగు కృష్ణ, కోమల్ల మహేష్, తూడి రాజయ్య, బొజ్జ రాజనర్సు, కేశవేణి బిక్షపతి, బోయిని కుమార్ రంజిత్, స్వామి రమేష్ తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త

# విహెచ్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా సంవత్సరానికి రూ.50వేలు అందిస్తాం

**- విహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాళ్ల హరీష్ రెడ్డి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 40వ డివిజన్ గాంధీ నగర్‌కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త బండారి సంతోష్ అకాల మరణం బాధాకరమని, ఆయన మరణంతో కుటుంబం పెద్దను కోల్పోయిందని, మృతుని పిల్లలకు భవిష్యత్‌లో వారి విద్యకు ఖర్చుయ్యే మొత్తంలో సంవత్సరానికి 50వేల రూపాయలు విహెచ్‌ఆర్ ఫౌండేషన్ ద్వారా అందిస్తామని ఎన్ఆర్ఐ, విహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాళ్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. హరీష్ రెడ్డి తల్లిదండ్రులు, పాలకుర్తి మాజీ ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి మంగళవారం మృతుడు బిఆర్ఎస్ కార్యకర్త బండారి సంతోష్ కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్‌లో మంచి క్రమశిక్షణ గల కార్యకర్తగా సంతోష్ కొనసాగాడని, అతని మరణం కుటుంబానికి తీరని లోటని, విహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అతని కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఎన్ఆర్ఐ, విహెచ్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాళ్ల హరీష్ రెడ్డి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌ఆర్ ఫౌండేషన్ టీం రామగుండం నియోజక వర్గ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులున్నారు.

# రూ.30లక్షలతో ఓపెన్ డ్రైనేజీ పనుల ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్‌లోని 5వ ఇంక్లయిన్ చౌరస్తాలో గల ప్రధాన షాపింగ్ కాంప్లెక్స్ నుంచి పార్క్ వరకు టియుఎఫ్ఐడిసి నిధులు 30లక్షల రూపాయలతో ఓపెన్ డ్రైనేజీ పనులు ప్రారంభం అయ్యాయి. డివిజన్ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ ఈ సందర్భంగా పనులను పరిశీలించి మాట్లాడారు. గత పాలకులకు అనేక సార్లు డివిజన్ సమస్యలపై విన్నవిస్తూ వినతులు అందజేసి, నిధులు లేక అభివృద్ధికి నోచుకోలేదని, ప్రధానంగా ఉన్న ఓపెన్ డ్రైనేజీ సమస్యపై ప్రస్తుత ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు వివరించగా, ఆయన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఈ సందర్భంగా డివిజన్ ప్రజల పక్షాన ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుని కుటుంబానికి సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 40వ డివిజన్ చెందిన బండారి సంతోష్ గత కొన్ని రోజుల క్రితం మృతి చెందగా, ఆయన కుటుంబం ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న శ్రీసీతారామా సేవా సమితి సభ్యులు సంతోష్ దశ దిన కర్మ కోసం బియ్యం, నిత్యవసర సరుకులను మంగళవారం అందజేశారు. సేవా సమితి సభ్యులు కార్తీక్, మంగ, సుజాత, లింగయ్య, అజయ్‌ల సహకారాంతో సీతారామ సేవా సమితి అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మృతుని కుటుంబానికి 50 కిలోల, నిత్యవస సరుకులను అందించారు. దాతలు ముందుకు వచ్చి సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు కంది సుజాత, చంద్రమౌళి, పద్మ తదితరులున్నారు.

# కాంగ్రెస్ తల్లి వద్దు...తెలంగాణ తల్లి ముద్దు

...మాజీ ఎంపిపి తోకల వెంకన్న

**చండూరు,డిసెంబర్10,ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు పేరుతో తెలంగాణతల్లి విగ్రహ మార్పు చాలా విచారకరమని మాజీ ఎంపిపి తోకల వెంకన్న అన్నారు. మంగళవారం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ మార్పుకి నిరసనగా మునుగోడు మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలమేరకు కాంగ్రెస్ తల్లి వద్దు...తెలంగాణ తల్లి ముద్దు అనే నినాదంతో బిఆర్ఎస్ చండూరు మండల,పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చౌరస్తాలోని పాత తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇది ఒక దుర్మార్గపుచర్య అని ,కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు ,విగ్రహాలు మార్చడంపై పెట్టిన శ్రద్ధ అభివృద్ధి ,ప్రజా సమస్యలపై పెట్టాలని,ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి తెలంగాణతల్లిని కరీటం,చేతిలో బతుకమ్మ లేకుండా చేసి తెలంగాణలో ఎంతో సాంప్రదాయంగా ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ ఆనవాళ్ల లేకుండా చేసి మహిళలను అగౌరవ పరచడమే ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ,ఇప్పుడు ప్రతిష్ఠించిన విగ్రహం ఉత్త చేతులు చూపిస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం పార్టీ గుర్తు చూపిస్తూ వచ్చేలా పెట్టుకొని సంబర పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు పూర్తిగా 2 లక్షల రుణమాఫీ,రైతుబంధు,కళ్యాణలక్ష్మి తులం బంగారం ,ఆరు



గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్,మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న, ఉపాధ్యక్షులు కురపాటి సుదర్శన్,మండల ప్రధానకార్యదర్శి బొడ్డు సతీష్, మాజీ మండల అధ్యక్షులు పెద్దగోని వెంకన్న,జిల్లా నాయకులు శిరంశెట్టి శ్రీధర్‌బాబు, తెలుకుంట్ల జానయ్య,తెలుకుంట్ల చంద్రశేఖర్,గండూరి నగేష్, ఇరిగి రామన్న, భూతరాజు వెంకన్న, మహిళ మండల అధ్యక్షురాలు పెండ్యాలగీత, ముఖ్య నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు సీఎం కప్ క్రీడా పోటీలు

పెద్దవూర, డిసెంబర్ 10 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూరలో బుధ వారం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించ బడునని ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. ఎంపీడీవో కార్యా లయంలో సమావేశం నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగంలో క్రీడా కారులను సెలెక్ట్ చేసి జిల్లా లెవల్‌కు పంపడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని ప్రధానోపాధ్యాయులు,సెక్రటరీలు,గ్రామస్థాయిలోని క్రీడా కారులను క్రీడలకు పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తరి రాములు, పిజికల్ డైరెక్టర్ స్థానిక పాఠశాల శివరాం, శోభారాణి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

కట్టంగూర్, డిసెంబర్ 10, ప్రభాత వార్త



తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని కట్టంగూరు మండల బిజెపి అధ్యక్షులు పప్పు వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్యాలమ్మ గూడెం, మల్లారం బూత్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిజెపి బలోపేతానికి ప్రతి పార్టీ కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి శక్తికేంద్రం సంస్థగత ఎన్నికల ఆఫీసర్ పాలోజు జలేంద్రాచారి హాజరై నూతన బూత్ కమిటీని ఏర్పాటు చేశారు. 195 బూత్ అధ్యక్షులుగా గంజి ఆంజనేయులు, 196 బూత్ అధ్యక్షులుగా కాడింగు కుమార్ ని 206 బూత్ అధ్యక్షులు పెద్ది గణేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన బూత్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో శక్తి కేంద్ర ఇంచార్జ్ కోమటి భాస్కర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, నీలం నాగరాజు, బీజేవైఎం మండల అధ్యక్షులు బత్తిని నాగరాజు, చెరుకు నాగరాజు, అంతటి రాజు, నాగ చైతన్య పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు

చిట్యాల రూరల్, డిసెంబర్ 10, ప్రభాతవార్త :

చిట్యాల మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన చిట్యాల మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొలను సతీష్ గౌడ్ స్వగృహంలో మంగళవారం నిర్వహించిన గ్రామదేవత శ్రీశ్రీశ్రీ రేణుకాఎల్లమ్మ తల్లి పండుగలో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి హాజరై ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మా నించారు. ఒగ్గు కళాకారులు కంకణ ధారణ చేసి ఎల్లమ్మ తల్లి ఆశీర్వచనాలు అందజేశారు. ఈసందర్భంగా వారు గ్రామదేవతల ఆశీస్సులతో పాడిపంటలు అభివృద్ధి చెందాలని, ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకరి యాదగిరి, జనగాం నర్సింహ, దేవరపల్లి సత్తిరెడ్డి, ముద్దసాని రమణారెడ్డి, కల్లూరి మల్లారెడ్డి, కందాటి రమేష్ రెడ్డి, ఆనగంటి కిరణ్, అంతటి శివకుమార్,



తుమ్మల నాగరాజు రెడ్డి, సుంకరబోయిన నర్సింహ, సింది ఆంజనేయులు, ఏళ్ల సత్యనారాయణ, అరూరి శ్రీశైలం, నాతి శ్రీనివాస్, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, మారగోని శివశంకర్, కొయగూర నర్సింహ, పాలెం మల్లేష్, నమ్ముల అనిల్, బాతరాజు రవీందర్, యాకారి నరేందర్, మొహమ్మద్ వాజిద్, బొడిగె సాయికుమార్, శవగోని మురళీ తదితరులు పాల్గొన్నారు.

## హక్కులతో పాటు బాధ్యతలు కూడా నిర్వర్తించాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

జాతీయ సేవా పథకం వాలంటీర్లు హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ.అలువాల రవి సూచించారు.మంగళవారం విశ్వవిద్యాలయంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాని ఇ ఆయన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు.కాశ్మీర్లో దేశ రక్షణకు సైనికులు ఎలాంటి బాధ్యత వహిస్తారో మానవ హక్కులను పరిరక్షించడానికి జాతయ సేవా పథకం వాలంటీర్లు ఆ రకమైన బాధ్యత వహించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలు ఉంటాయని వాటిని మరిచిపోకూడదని సూచించారు. విశ్వవిద్యాలయం నుండి పౌర సమాజంలోకి వెళ్ళేసరికి వారికి సమాజం




నేర్పే విచిత్రమైన అనుభవాల క్రమంలో క్కులతో పాటు విధులను సక్రమంగా నిర్వహించిదేశ పురోగతిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. వక్తలు సోషల్ వర్క్ డిపార్ట్‌మెంటు అధ్యక్షులు డా॥శ్రీరాం, శ్రావణ్ తది తరులు విలువైన ప్రభావవంతమైన విషయాలను , సూచనలను విద్యార్థు లకు అందించారు.ఎంజియు జాతీయ సేవా పథకం సయన్వయకర్త డా॥మద్దిలేటి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ డా॥వెంకట రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డా॥నీలకంఠం శేఖర్, డా॥స్వప్న, డా॥ఆనంద్, సిబ్బంది హరికిషన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి తయారీ స్థావరాలపై దాడులు

..90 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు



**మర్రిగూడ,డిసెంబర్10,ప్రభాతవార్త:** అక్రమంగా సారాయి తయారు చేస్తే కఠిన శిక్షలు ఉంటాయని ఎక్సైజ్ సిఐ సైదులు అన్నారు. నాంపల్లి మండల ఎక్సైజ్ పరిధిలో మంగళవారం పలు గ్రామాలలో నాటు సారాయి స్థావరాలపై దాడులు నిర్వహించారు.నాంపల్లి మండలంలోని రాయి కుంట తండా, రాందాస్ తండా,జాన్ తండాలో నాటు సారాయి తయారు చేస్తున్న స్థావరాలపై దాడులు నిర్వహించి 90 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు.ఈ దాడులలో ఎస్ఐ విజయకుమార్,సిబ్బంది అశోక్‌కుమార్, జానీ,నాగేశ్వర్‌రావు,తదితరులు ఉన్నారు.

# శ్రీరామ్ సాగర్ నీటిని విడుదల చేయాలి

మునగాల డిసెంబర్ 10 ప్రభాతవార్త

శ్రీరాంసాగర్ నీటిని మునగాల నడిగూడెం మోతె మండలాలకు చివరి భూముల వరకు నీటిని అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం అమరవీరుల స్మారక భవనం నందు చందా చంద్రయ్య అధ్యక్షతనజరిగినది. ఈ సమావేశములో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగర్జున రెడ్డి మాట్లాడుతూ శ్రీరాంసాగర్ నీటిని మునగాల నడిగూడెం మోతె మండలాలకు నీరును అందించాలని శ్రీరామ్ సాగర్ కాలువ పైన షట్టర్లు ఫిట్ చేయించి సంబంధిత అధికారులు పర్యవేక్షణలో నీరును చివరి వరకు అందించాలని. సాగర్ ఎడమ కాలువల లిఫ్టులను ప్రభుత్వమే నడపాలని అన్నారు. స్వామినాథన్ కమిషన్ అమలు చేసి వ్యవసాయాన్ని పండుగగా చేస్తామని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని రైతాంగాని ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు.అట్లాగే సన్న,దొడ్డు ఏ వొడ్లు పండించాలనేది రైతుల నిర్ణయించుకుంటారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ధాన్యానికి రూ 500 /లు బోనస్ చెల్లించా లని కోరినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, విజయ లక్ష్మి, షేక్ సైదా, మండల కమిటీ సభ్యులు స్టాలిన్ రెడ్డి, వెంక టాద్రి, ఉపేందర్, జ్యోతి, వెంకట కోటమ్మ, నాగయ్య, మల్లారెడ్డి, సైదులు, పిచ్చయ్య, నరసయ్య, కృష్ణారెడ్డి,సతీష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖోఖో జట్టు ఎంపిక

నార్కట్‌పల్లి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఈ నెల 27 నుండి 31 వరకు తమిళనాడు కేంద్రీయ విద్యాలయం వేదికగా జరుగనున్న అంతర విశ్వవిద్యాలయ ఖోఖో పోటీలకు ఎంజియు జట్టును మంగళవారం ఎంపిక చేసినట్లు ఎంజియు స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి డా॥హరీష్ కుమార్ తెలిపారు.ఈ జట్టు పోటీలలో ఎంజియుకు ప్రాతినిధ్యం వహిస్తుందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో జాయింట్ సెక్రటరి మురళి, కోఆర్డినేటర్ శ్యాంసుందర్, పీడీలు వై శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో కూడా ఆశా వర్కర్ల అరెస్టులు

- న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి

కొనరావుపేట, ప్రభాతవార్త.



ప్రజా ప్రభుత్వమని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా డిమాండ్లను నెరవేర్చాలని అడిగేందుకు వెళ్తున్న ఆశా వర్కర్లను అరెస్ట్ చేయడం హేయమని చర్యని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి అన్నారు. న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న కొనరావుపేట మండలంలోని ఆశా వర్కర్లను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్ల అరెస్టును తీవ్రంగా ఖండించారు. గతంలో అధికారంలోకి రాక ముందు వారు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎక్కడికి పోయారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వంలో కూడా అరెస్ట్ చేస్తున్నారని, కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని, కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసిపోయాయని అన్నారు. కరోనా కాలంఒల ఆశా వర్కర్లు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించారని, ఆశా వర్కర్లను రెగ్యూలర్ చేసి 26వేల ఫిక్స్ వేతనం చెల్లించాలని, అసెంబ్లీ సమావేశాలలో వారి విషయాలను ప్రస్తావించి, సమస్యలను తీర్చాలని, 15 రోజుల్లోపు సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

# విద్యా రంగం సమస్యలపై ఎఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు

కొనరావుపేట, ప్రభాతవార్త.

విద్యా రంగం సమస్యలపై ఎఐఎస్ఎఫ్ సమర శీల పోరాటాలు నిర్వహిస్తుందని జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ అన్నారు. కొనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎఐఎస్ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇటీవల ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని సంక్షేమ హాస్టల్స్, గురుకుల హాస్టల్స్‌ను సందర్శించి, వారి సమస్యలు తెలుసుకుంటున్నామని అన్నారు. అందులో భాగమే కొనరావుపేట ట్రైబల్ హాస్టల్‌లో సందర్శించిన అనంతరం ఇక్కడ సభ్యత్వ నమోదు నిర్వహించామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్‌షిప్ పెంచాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొనరావుపేట మండల కేంద్రంలో విద్యాభ్యాసన కొరకు విద్యార్థుల



సౌకర్యార్థం మూడు అదనపు బస్సులు కేటాయించి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానుకూలంగా బస్సులను నడిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జశ్వంత్, ఈశ్వర్, చేతన్, విష్ణు, చరణ్ తదితరులున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కై అఖిలపక్ష సమావేశం

- అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి
- అంబేద్కర్ విగ్రహ డెవలప్‌మెంట్ జేఏసీ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ డిజైన్ మార్పు కొరకు సమావేశాన్ని ప్రజా సంఘాల నాయకులు నిర్వహించు కున్నారు. వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా కొరకు రూపొందించిన డిజైన్ ను మార్చాలని, అంబేద్కర్ విగ్రహ అభివృద్ధికి పై ఉన్న వివిధ అభిప్రాయాలను తొలగించాలని అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించుకున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహ చౌరస్తా సుందరీకరణ డిజైన్ కొరకు ప్రజా సంఘాల అభిప్రాయాన్ని వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సేకరించాలని వారు కోరుకున్నామని, పట్టణంలోని అంబేద్కర్ విగ్రహాన్ని 1995లో ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించబడిన విగ్రహాన్ని గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధి చేయకపోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పుడు చేస్తున్న అంబేద్కర్ గార్డెన్ సెంటర్ పాయింట్ లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అఖిలపక్ష సమావేశంలో ఒక నిర్ణయాన్ని తీసుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, సిరిగిరి రామచందు, గోలి మహేష్, దుమ్మ ఆనంద్, సంటి అంజి బాబు, గుండా థామస్, మారో కిషోర్, బొడ్డు రాములు, జక్కుల యాదగిరి, జింక శ్రీధర్, సిరిగిరి శ్రీకాంత్, పిట్టల సతీష్, లింగంపల్లి కిరణ్, గుడిసె మనోజ్ కుమార్, వంకయాల మహేశ్వర్, తాళ్లపల్లి నాగరాజ్, బొజ్జ చంద్రమోహన్, చర్ల రమేష్, చర్ల బాలు, ఆర్ఎం వేణుగోపాల్, గుడిసె అరుణ్, కొల్లూరి అమర్, జింక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్

చందుర్తి డిసెంబర్ 10 ప్రభాతవార్త:



వేతనాలు పెంచాలని చలో హైదరా బాద్ కార్యక్రమానికి రాష్ట్ర ఆశా కార్యకర్తల సంఘం పిలు పునివ్వగా హైదరా బాదుకు ఆశా కార్యకర్తలు తరలి వెళ్తున్నారన్న సమా చారం మేరకు ఆశా కార్యకర్తలను పోలీసులు మంగళ వారం వేకువజామున ముంద స్తుగా అరెస్ట్ చేశారు, చలో హైదరాబాద్ కార్యక్రమానికి మంగళవారం పిలుపు నివ్వగా ఆశా కార్యకర్తలను హైద రాబాద్ వెళ్లకుండా ముందస్తుగా అదుపు లోకి తీసుకొని సొంత పూచికత్తుపై వదిలిపెట్టారు, చందుర్తి మండల ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు సిర్రం గాయత్రి పోలీసుల కళ్ళుగప్పి సోమవారం రాత్రి హైదరాబాద్ తరలి వెళ్లారు, ఈ సందర్భంగా సిర్రం గాయత్రి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరిం చాలని, పనికి తగ్గ వేతనం అందజేయాలని పిలుపునిచ్చారు.

# దైనందిన జీవనంలో క్రీడలు తప్పనిసరి

- మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య

కొనరావుపేట, ప్రభాతవార్త.



దైనందిన జీవనంలో ప్రతీ ఒక్కరికి క్రీడలు తప్పనిసరి అవసరమని, క్రీడలు శారీరక దారుఢ్యం, మానసికో ల్లా సానికి దోహద పడుతా యని మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో సిఎం కప్ మండల స్థాయి పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. గ్రామీణ స్థాయిలో సిఎం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి, మండల స్థాయిలో కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ నెల 10, 11, 12 తేదీల్లో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, కబడ్డీ, అథ్లెటిక్స్, కోకో, వాలీబాల్ తదితర క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, క్రీడల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ విజయ ప్రకాష్, ఎంపిడిఓ శంకర్ రెడ్డి, ఎంఈఓ మురళీనాయక్, పంచాయతీ కార్యదర్శిల అధ్యక్షుడు అనిల్, క్రీడా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

-మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి

చందుర్తి డిసెంబర్ 10 ప్రభాతవార్త :



క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో సీఎం క్రికెట్ టోర్నమెంట్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు, విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు, చందుర్తి మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో సీఎం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి మండల స్థాయిలో కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఈనెల 10,11 తేదీల్లో చందుర్తిలో క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు, కబడ్డీ అథ్లెటిక్స్, ఖోకో వాలీ బాల్ తదితర క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు, క్రీడల్లో గెలుపొం దిన వారిని జిల్లాస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో మండల తాహ సిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రదీప్, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం , మండల విద్యాధికారి వినయ్ కుమార్,ఉపాధి హామీ ఎపిఒ రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాగుల శంకర్, మర్రి కృష్ణ వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

చందుర్తి డిసెంబర్ 10 ప్రభాతవార్త:



రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియామకమైన చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశంను, డైరెక్టర్లు మర్రి కృష్ణ, నాగుల శంకర్‌గౌడ్‌లను సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మంగళ వారం శాలువాలతో సన్మానించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం రైతులకు మంచి సేవలు అందించి రైతుల మన్ననలు పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు పోతరాజు నగేష్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న ఎస్పీ

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని ఆదిలాబాద్ ఎస్పీ గౌష్ ఆలం కు టుంబ సమేతంగా మంగళవారం దర్శించు కున్నారు. ముందుగా కోడె మొక్కులను చెల్లిం చుకొని, అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కళ్యాణ మండపంలో ఎస్పీ గౌష్ ఆలంకు వేదోక్త ఆశీర్వచనం అందించి, శేష వస్త్రం కప్పి, లడ్డూ ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ ఇన్‌స్పెక్టర్ నోగూరి నరేందర్, ప్రోటోకాల్ ఇన్‌ఛార్జి, సీనియర్ అసిస్టెంట్ ఎడ్ల శివ సాయి, స్థానిక ఎస్ఐ అంజయ్య ఉన్నారు.

# తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ వేణు**

మంథని - ప్రభాతవార్త



రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తేమ వచ్చిన వాటిని తూకం వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలోని శ్రీపాదకాలని, అంగళూరు, మండలంలోని గుంజపడుగు,నాగారం గ్రామా ల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడి రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తేమను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లోని సిబ్బంది ధాన్యం తేమను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. 17శాతం తేమ రాగానే వెంటనే కొనగోలు చేయాలని సంబంధిత అదికారులను ఆదేశించారు. అదేవిధంగా కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్‌లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బులు చెల్లింపులు జరిగేలా చూడాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. మద్దతు దరపైన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని ఈ ప్రక్రియలో ఏలాంటి జాప్యం జరుగకూడదన్నారు. ఆకాల వర్షాలతో రైతులు పంట నష్టపోకుండా అవసరమైన టార్పలిన్ కవర్లు సిద్ద చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలి

రామగిరి ప్రభాతవార్త:

కోల్ ఇండియా స్థాయిలో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి అథ్లెటిక్స్ , స్విమ్మింగ్, త్రో బాల్ పోటీలను మంగళవారం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా పాల్గొని, పతాకావిష్కరణ గావించి ప్రారంభించారు. ఈ పోటీల్లో బెల్లంపల్లి మందమర్రి, శ్రీరాంపూర్, రామగుండం 1 2, రామగుండం 3 భూపాలపల్లి, మణుగూరు ఇల్లందు, కార్పోరేట్‌కొత్తగూడెం రీజియన్ల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతోపాటు, మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఉద్యోగుల క్రీడల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి క్రీడా కారుడు నైపుణ్యాన్ని పెంచుకొని రాణించాలని అన్నారు. కోల్ ఇండియా స్థాయి పోటీల్లో రాణించి సింగరేణి సంస్థ పేరు నిలబెట్టాలని అన్నారు. అనంతరం వివిధ క్రీడా విభాగాల్లో విజేతలకు వారితో పాటు మరొక ముఖ్య అతిథిగా హాజరైన అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల



నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకటరమణ, ఎస్వోటుజియం లు జి.రఘుపతి, బండి నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి. సుదర్శనం, గౌరవ కార్యదర్శి వి. సునీల్ ప్రసాద్ ,అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్ వెస్లి, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రెడ్డి, ఇతర అధికారులు, స్పోర్ట్స్ సూపర్వైజర్లు, కార్మిక సంఘాల నాయకులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులతోపాటు
# క్రీడల్లోనూ రాణించాలి

- ఎంపిడిఓ సురేష్

ముత్తారం, ప్రభాతవార్త:



విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడల్లోనూ మంచి భవిష్యత్ ఉంటుందని ముత్తారం ఎంపిడిఓ సురేష్ అన్నారు. ముత్తారం మండల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో సిఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు శారీరక దారుఢ్యం, మానసికోల్లాసానికి దోహద పడుతాయని, చదువుల్లోనే కాకుండా నైపుణ్యం గల క్రీడల్లో రాణించి, ఉన్నతంగా ఎదగాలని ఆయన అన్నారు. మండల స్థాయిలో మంచి ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచిన వారిని జిల్లా పోటీలకు పంపటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఓదెలు, ఉపాధ్యాయులున్నారు.

# వ్యవసాయ బావుల విద్యుత్ బిల్లు చెల్లించండి

**ఎన్‌పిడిసిఎల్ ఎఈ అశోక్**

రామగిరి ప్రభాతవార్త:

కమాన్ పూర్ మండల పరిధిలోని వ్యవసాయ బావుల మరియు బోర్ల బకాయిలు చెల్లించాలని కమాన్ పూర్ ఎన్ పి డి సి ఎల్ సబ్ స్టేషన్ ఏ ఈ నాల అశోక్ రైతులను ఒక ప్రకటనలో ప్రకట కోరారు. సంవత్సరానికి 365 రూపాయలు చెల్లించాలని రోజుకు ఒక రూపాయి మాత్రమే రైతులు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నేరుగా సబ్ స్టేషన్ లో గాని లేక గూగుల్ పే ద్వారా ఫోన్పే ద్వారా రైతులు విద్యుత్ బిల్లులు చెల్లించాలని తెలిపారు. విద్యుత్ బిల్లులు అందని వారు సబ్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు. అలాగే విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని పేర్కొన్నారు. వెంటనే బిల్లులు చెల్లించి విద్య సంస్థకు చేయూతనివ్వాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలి

ముత్తారం, ప్రభాతవార్త:

జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా విద్యార్థులు ముందు సాగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా విద్యాధికారిని మాధవి అన్నారు. ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులు ఐఐటి మద్రాస్ వారు చేపట్టిన ప్రాజెక్ట్ కెరీర్ గైడెన్స్, సైన్స్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. తొమ్మిదవ తరగతి నుంచి ఇంటర్ ఉన్న విద్యార్థులకు ఏం చదవాలి, ఏం చదివితే బాగుంటుంది అనే సందిగ్ధతపై వృత్తి పరీక్షను గత నెల రోజులుగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు వారి టెస్ట్ రిపోర్ట్స్, సైన్స్ పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ డాక్టర్ షేక్, ఎంపిడిఓ సురేష్, ఎంఇఓ ఓదెలు, ప్రిన్సిపల్ కేసరి సంతోష్ కుమార్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోట శారద తదితరులున్నారు.

# నేటి జాబ్ మేళాను వినియోగించుకోవాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను యువత సద్వినియోగపరచుకోవాలని గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ అన్నారు. గొల్లపల్లి మండలంలోని భీమ్రాజు పల్లె, చిలువకోడూర్ గ్రామాలలో యువతీ ,యువకులతో సమావేశం ఏర్పాటు చేసి జాబ్ మేళా గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జాబ్ మేళాలో వివిధ రకాలైన 50 కి పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని ఇట్టి అవకాశాన్ని యువతీ యువకులు వినియోగించుకోవాలన్నారు. పదవ తరగతి నుండి ఇంటర్మీడియట్, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్, ఎంటెక్ చదువుతున్న చదివిన యువకులు జాబ్ మేళాని వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు స్థలం ఏ అర్ ఫంక్షన్ హాల్ నిజామాబాద్ రోడ్ లో ఉదయం 10 గంటల నుండి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమరాజు పల్లి మాజీ సర్పంచ్ రేవెళ్లె సత్యనారాయణ, పాత్రికేయులు బొమ్మెన కుమార్, శ్రీ కుమార్, వెంకటేష్ గౌడ్ యువతీ, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు



మంథని వార్త

# రాష్ట్రస్థాయి భగవద్గీత పోటీల్లో మంథని విద్యార్థి ప్రతిభ

మంథని - ప్రభాతవార్త



సనాతన దర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర వ్రహించిన భగవద్గీత కంఠస్థ పోటీల్లో మంథనికి చెందిన సాయి శాన్విత మూడవస్థానం సాధించింది. మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాదకాలనికి చెందిన కందునూరి శైలజ సంతోష్ ల కుతూరు చిన్నారి సాయి శాన్విత కాకతీయ హైస్కూల్‌లో మూడవ తరగతి చదువుతుంది. సనాతన ధర్మ ప్రచారంలోభాగంగా నిర్వహించిన కంఠస్థ భగవద్గీత పోటీల్లో రాష్ట్రస్థాయిలో మూడవ స్తానం సాధించటం పట్ల సనాతన ధర్మ ప్రచారకులు మేడగోని రాజమౌళిగౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మంథనిలో ఇంటింట భగవద్గీత 555వ రోజును పురసకరించుకుని గీతా జయంతి సందర్భంగా చిన్నారి సాయి శాన్వితత సత్కరించనున్నట్లు సనాతన ధర్మ ప్రచారకులు తెలిపారు.

# మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి పెరుగుతున్న ఆదాయం

**- ఆర్ఎం రాజు**

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వార ఆర్టీసీ రోజురోజుకు ఆదాయం పెరుగుతుందని కరీంనగర్ రీజినల్ మేనేజర్ బి.రాజు అన్నారు. మంగళవారం మంథని ఆర్టీసీ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా మంథని డిఎం శ్రావణ్‌కుమార్ ఆర్ఎంకు ఘనస్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ద్వార ఆర్టీసీకి ఆదాయం పెరుగుతుందని మహిళా ప్రయాణికులను ఆర్టీసీ ఉద్యోగులు ఆదరించాలని అన్నారు. మంథని డిపోను లాభాల బాటలోకి నడిపించే విధంగా ప్రతి ఒక్క ఉద్యోగి కృషిచేస్తూ బస్సుల సంఖ్యను పెంచుకునేలా కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డిపోలోని పలు విభాగాలను ఆయన సందర్శించి ఉద్యోగులకు సలహాలు, సూచనలు అందించారు.

# హరిహర సుత అయ్యప్ప స్వామికి బహుకరణ

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల గ్రామంలో ధర్మారం హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయనికి మంగళ వారం రోజున ధర్మారం మన తెలంగాణ రిపోర్టర్ తన్నీరు పద్మ రాజేందర్, కుటుంబ సభ్యులు, హరిహర సుత అయ్యప్ప స్వామి ఆలయ వ్యవస్థాపకుడు గురు స్వామి తాటిపల్లి ఈశ్వర్ స్వామికి, వెండి కంకణం అందజేశారు, ఈశ్వర్ స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామికి వెండి కంకణం బహుకరించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు కృపా కటాక్షం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము, ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకుడు, మరియు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో మేక మృతి

రామగిరి ప్రభాతవార్త :



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మేడకొండ మహేష్‌కు చెందిన మేక మంగళ వారం విద్యుత్ ఘాతంతో మృతి చెందింది. మేకలను మేడిపల్లి శివారులోని కనవేన. సదానందం పొలం వద్ద మేపు తుండగా అక్కడే ఉన్న ట్రాన్స్ఫార్మర్ వైరుకు విద్యుత్ సరఫరా కావడంతో మేక అక్కడికక్కడే మృతి చెందింది. దీని విలువ రూ. 20 వేలు ఉంటుందని యజమాని మహేష్ తెలిపారు. విద్యుత్ ఏ.ఈ కోరండ్ల మహేందర్ రెడ్డి ఆదేశాలతో లైన్ మెన్ బండారి శివ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన మాజీ జడ్పీ చైర్మన్

రాయికల్ ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపుమేరకు ఈరోజు రాయికల్ పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ..కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కలరాసేల అతిపెద్ద అపచారం చేసిన సందర్భంగా ఈరోజు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ..ప్రభుత్వాలు మారినప్పుడల్లా ప్రజల తలరాతలు మారాలి కానీ తల్లుల విగ్రహాలు కాదని అన్నారు ..మన తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగను తెలంగాణ తల్లి చేతిలో నుంచి మాయం చేసి, కాంగ్రెస్ పార్టీ గుర్తు పెట్టడం అన్యాయమని అన్నారు. ..తెలంగాణ ఆత్మబంధువుల సమక్షంలో ఉద్యమకాలంలో రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లిని కేసీఆర్ గారి మీద రాజకీయ కక్షతో తెలంగాణ మీద ఈసమెత్తు కూడా అవగాహన,సోయి లేని వ్యక్తి నేడు కుట్రలు చేయడాన్ని తెలంగాణ సమాజం ఖండిస్తుంది అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల, పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, మాజీ తిలీది చైర్మన్ మారంపెల్లి రాణి,మహిళ అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు , పట్టణ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి , మహేష్, సాయి కుమార్,మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, తీళీళీ నాయకులు సురేందర్ నాయక్, కొల్లూరి వేణు, మోర వెంకటేష్, కంటే గంగారాం,దొంతి నాగరాజు , నీరటి శ్రీను, రమాపతిరావు, సంతోష్ రావు, బాబా , రాంచంద్రం, సోహైల్ ,కొంపెల్లి రాజమౌళి, రాజేందర్ గౌడ్, గంగారెడ్డి ,ప్రతాప్ రెడ్డి , బాబ్లు,రొట్టె శ్రీనివాస్, లక్ష్మీ, మూజాహిత్, వెంకటేష్ నాయక్, సోమన్న, కుమార్,చంద్ర గౌడ్ , సూర్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2024 జూలపల్లి మండల స్థాయి క్రీడా పోటీలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో పద్మజ ఆధ్వర్యంలో జరిగిన వ్యాయామ విద్య ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల స్థాయి సిఎం కప్ పోటీలుఈ నెల 12న జూలపల్లి జూనియర్ కాలేజ్ క్రీడా మైదానంలో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ క్రీడా పోటీలలో గ్రామ పంచాయితీ స్థాయి లో ఎంపికైన కబడ్డీ, కోకో,వాలీబాల్ జట్లు పాల్గొనాలన్నారు.క్రీడా పోటీలలోపాల్గొనే క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు జిరాక్స్, జనన ధ్రువీకరణ పత్రము, కాలేజీ విద్యార్థులు ఎస్ఎస్సి మెమో జిరాక్స్ తీసుకొని రావలెను అని ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ,ఎంపీ ఓ అనిల్,హెచ్ఎం లక్ష్మణ్,పెద్దపెల్లి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,గ్రామ కార్యదర్శి కాజా ముజాబోద్దీన్,ఎస్ జి ఎఫ్ కన్వీనర్ మహేందర్,వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఆమని,నాగరాజు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



సీఎం కప్ క్రీడల నిర్వహణలో భాగంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మైదానంలో మంగళవారం అధికారులు,ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవంలో భాగంగా సీఎం కప్ క్రీడా పోటీలు మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని మూడు రోజులపాటు జరిగే క్రీడా పోటీలలో మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సామ రాంరెడ్డి,తహశీల్దార్ వరంధన్, మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్, ఎస్ ఐ చిర్ర సతీష్,ఎంఈఓ జమునాదేవి,శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు రాజేందర్ కుమార్, అనిత,సాగర్, భాస్కర్,జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి గురిజల బుచ్చిరెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

## నిరంతర ఉద్యమాలతో విద్యార్థులకై నిలిచిన సంఘం ఎబివిపి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

విద్యార్థుల సమస్యలపై నిరంతర ఉద్యమాలతో విద్యార్థులకై నిలిచిన సంఘం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) అని కరీంనగర్ విభాగ్ కన్వీనర్ కోడి అజయ్ అన్నారు. ఎబివిపి 43వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికను మంగళవారం స్థానిక ప్రైవేట్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 23, 24, 25 తేదీల్లో సిద్దిపేటలో రాష్ట్ర మహాసభలను నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఈ మహాసభల్లో దాదాపు 1500 మంది యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, ప్రొఫెసర్లు, ప్రముఖులు, రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థి నాయకులు హాజరవుతారని తెలిపారు. విద్యా రంగ సమస్యలపై, విద్యారంగ స్థితి, రాష్ట్ర సమస్యలు, పర్యావరణ పరిరక్షణ, డ్రగ్స్ మహమ్మారి నిర్మూలన తదితర అంశాలపై తీర్మానాలు చేయనున్నట్లు ప్రకటించారు. జిల్లాలోని విద్యార్థి నాయకులు మహాసభలకు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు బండి రాజశేఖర్, అజయ్, సందీప్, అరవింద్ తదితరులున్నారు.

## 108 అంబులెన్స్ ప్రారంభించిన ప్రభుత్వ విప్

వెల్గటూర్ ప్రభాతవార్త 10:



వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నూతన 108 అంబులెన్స్ మంగళవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ హాస్టల్. ఐటిఐ కళాశాలను మంజూరు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఇతనైల్ ప్రాజెక్టు కోసం భూసేకరణ చేయడం జరిగింది. అక్కడే పెద్ద ఆసుపత్రి నిర్మించడానికి ప్రణాళికను సిద్ధం చేయాలని సంబంధిత శాఖ అధికారులను సూచించారు. విద్య వైద్య పరంగా ప్రజలకు సేవ చేయడానికి ఈ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ నాయకులు జిల్లా వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అప్పన్నపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు సందనవేణి సునీత రాజేందర్ మంగళవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ సురేంద్ర కుమార్ హాజరు కాగా ఆయన చేతుల మీదుగా సునీత రాజేందర్ విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేశారు. విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలతో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సట్టు పురుషోత్తం, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు డాక్టర్ వేల్పుల సురేందర్, ఉపాధ్యాయులున్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలను నిరసిస్తూ బిజెపి బైక్ ర్యాలీ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడచిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ రావు అన్నారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక శాస్త్రి నగర్ లో ఆంజనేయస్వామి దేవాలయం నుండి పెద్దపల్లి వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ లో దుగ్యాల ప్రదీప్ కుమార్ రావు పాల్గొన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున రాజీవ్ రహదారి గుండా బైక్ ర్యాలీ పెద్దపల్లి వరకు నిర్వహించారు. అబద్దాల వాగ్దానాలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలపై ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఏడాది పాలనలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను తెలియజేస్తూ 6గ్యారంటీలు 66అబద్దాల పేరుతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గోమాత శ్రీనివాస్ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు సోమరపు లావణ్య, తంగడ రాజేశ్వరరావు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సమ్మెకు అనుమతి ఇవ్వాలని ఎంఈఓ కు వినతి

జూలపల్లి,ప్రభాతవార్త:



డిసెంబర్ 10నుండి జరిగే నిరవధిక సమ్మె పత్రాన్ని జూలపల్లి మండలం లోని సమగ్ర శిక్ష ఉద్యోగులు,ఎంఈఓ జూలపల్లి కె. సరస్వతి కి వినతి పత్రం అందించారు.తమ వేతనాలు పెంచాలని ప్రతి ఉద్యోగి న రెగ్యులేషన్ చేస్తూ, ప్రతి ఒక్కరికి 20 లక్షల ప్రమాద భీమను కల్పించాలని, సమ్మె నోట ీసులు అందిస్తున్నట్లు తెలిపారు.పరీక్ష ద్వారా వచ్చిన తమల్ని గుర్తిస్తలేరని, ప్రభుత్వం గుర్తించే వరకు సమ్మెను కొనసాగిస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులు తెలిపారు.ఈ కార్యక్రమానికి జూలపల్లి మండల ఎస్ఎస్ ఏ ఉద్యోగులు, సి ఆర్ పి లు సతీష్, తిరుమల,ప్రియాంక,సి సి ఓ మధు, ఐ కె ఆర్ పి అనిల్, వెంకట స్వామి, బాలయ్య,కేజీబీవీ ఉద్యోగులు నవ్య ,లక్ష్మి ,మహేశ్వరి తదితరులుపాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి చిత్ర పటానికి క్షీరాభిషేకం

ఎండపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ తల్లి విగ్రహం మార్పులు చేసినందుకు గాను నిరసనగా ,బారాస నాయకులు తెలంగాణ తల్లి చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు,తెలంగాణ రాష్ట్ర బారాస పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు,మాజీ మంత్రి కొప్పుల.ఈశ్వర్ ఆదేశాల మేరకు,ఎండపల్లి మండల కేంద్రంలో రాజారాంపల్లి లోని పిఎస్ఆర్ సర్కిల్ వద్ద,మండల బారాస పార్టీ అధ్యక్షులు సింహచలం జగన్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు సింహ చలం జగన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమస్పూర్తితో అన్ని వర్గాలకు అనుకూలంగా ఆనాడు తెలంగాణ ప్రజల గుండెల్లో రూపుదిద్దుకున్న విగ్రహాన్ని మార్చి నూతనంగా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా, తెలంగాణ ప్రజల మనోభావాలను ధిక్కరిస్తూ,మార్పు,మార్పు అంటూ, తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడాన్ని మండల పార్టీ నాయకులం అందరం తీవ్రంగా ఖండిస్తున్నామని,అన్నారు, ఈ కార్యక్రమంలో మండల బారాస అధ్యక్షులు సింహచలం జగన్,నాయకులు చింతల తిరుపతి, పడిదెం వెంకటేష్,రాజ్ కుమార్, పడి దెం నారాయణ,బట్టు రామ స్వామి, గాధం భాస్కర్, జాడి దుష్యంత రాణి, దేవి నరేష్ ,పరందాములు, గౌరీ చిరంజీవి,సుదర్శన్, కేశవ్ దుర్గం కృష్ణా,గంధం రవి, తదితరులు, పాల్గొన్నారు,



# క్రీడాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది.

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్.

ధర్మపురి ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ లో భాగంగా ధర్మపురి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో గత కొన్ని ఏళ్లుగా పిఈటిలుగా విధులు నిర్వహిస్తున్న వారిని పీడీలుగా అప్ గ్రేడ్ చేయడం జరిగిందని అన్నారు.స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శిథిలావస్థలో ఉన్న పురాతన భవనాన్ని తొలగిస్తామని, దాంతో విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యతోపాటు క్రీడల పట్ల నిర్లక్ష్యం వయించిందని ఆరోపించారు. ధర్మపురి నియోజకవర్గంలో నిర్మించనున్న ఇంటిగ్రేటేడ్ కళాశాల భవన నిర్మాణంతో పాటు ఐటిఐ కళాశాల భవన నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించడం జరుగుతుందని, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి భూమి పూజ చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన వాటిని గుర్తిస్తూ, వాటిని సరి చేస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో రవీందర్ ,ఎంఈఓ సీతాలక్ష్మి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేందర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బిల్లులకై ఎదురుచూపులు

## ఆందోళనలకు సిద్ధమవుతున్న తాజా మాజీలు

## నేడు చలో అసెంబ్లీకి వెళ్ళనున్న తాజా మాజీలు

## మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు

## అప్పుల పాలై నష్టపోయిన తాజా మాజీ సర్పంచులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సర్పంచుల పదవీకాలం ముగిసి సంవత్సరం కావస్తుంది . ఈ ఏడాది జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగియగానే ఫిబ్రవరి 1 నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతుంది. సంవత్సర కాలంగా చేపట్టిన పనులకు బిల్లులు చెల్లించాలని తాజా మాజీ సర్పంచులు ఆందోళన లు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వినతి పత్రాలు అందజేయడం మంత్రులను కలవడం జరిగిన నష్టాన్ని తెలిపి బిల్లులు మంజూరు చేయాలని రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ డిమాండ్ చేసింది. నేటికీ బిల్లులు బకాయి పడటంతో ఎదురుచూస్తూ వచ్చారు. కానీ నేటికీ బిల్లులు చెల్లించకపోవడంతో అప్పులు తెచ్చి చేసిన పనులకు వడ్డీ పెరుగుతున్నడంతో తాజా మాజీ సర్పంచులు మరింత అప్పుల పాలవుతున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 7న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సర్పంచులు ఆందోళన చేపట్టారు. నేడు చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. సర్పంచుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్ అసెంబ్లీలో మంత్రులకు, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలను అందజేసేందుకు తాజా మాజీలు సిద్ధమయ్యారు. ఈ మేరకు సంఘం నాయకులు పిలుపునివ్వడంతో వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఆయా గ్రామాల నుండి తాజా మాజీ సర్పంచులు చలో అసెంబ్లీకి వెళ్లేందుకు సమాయత్త మవుతున్నారు. ప్రభుత్వము వచ్చే జనవరిలో గ్రామపంచాయతీలకు ఎన్నికలను నిర్వహించ నున్నందున ఈ లోపే ఈలోపే బకాయి పడ్డ బిల్లు చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. నూతన పాలకవర్గాలు ఏర్పడితే తాము చేసిన పనులకు బిల్లులు వస్తాయా అనే సందేహము తాజా మాజీల్లో ఏర్పడింది. ఈ క్రమంలో ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఎక్కువ శాతం మంది కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడంతో మంత్రులు ఎమ్మెల్యేల దృష్టికి సమస్యలను తీసుకెళ్ళేందుకు సిద్ధమవుతున్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులకు బిల్లులు చెల్లించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఆశలు పెట్టుకున్న వారికి నిరాశ ఎదురయింది. గత పది మాసాలుగా బిల్లుల కోసం ఎదురుచూస్తూ ఆందోళనలకు సిద్ధమవుతున్నారు. రిజర్వేషన్ల గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టి, బిసి సర్పంచులు ఉన్న గ్రామాలలో బిల్లులు నేటికీ చెల్లించక తాజా మాజీలు పడుతున్న బాధలు వర్ణనాతీతం. పదవిలో ఉన్నప్పుడు కొందరు బలహీన వర్గాలు చెందిన సర్పంచులు రాజీనామాలు కూడా చేశారు. గ్రామాల్లో సిసి రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ లు, కమ్యూనిటీ హాల్స్, మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. సదరు అభివృద్ధి పనులకు నేటికీ బిల్లులు మంజూరు కాకపోవడంతో నెలల తరబడి ఎదురుచూస్తున్నారు. గ్రామపం చాయతీలకు త్వరలో ఎన్నికలు జరగనున్నందున బిల్లులుచెల్లించాలని ఆందోళనకు సిద్ధమవుతున్నారు. శక్తికి మించి అభివృద్ధి పనులు చేపట్టారు. గత ప్రభుత్వము అభివృద్ధి పనులు చేపట్టని సర్పంచులకు షోకాజు నోటీ సులు జారీ చేశారు. పలువురు సర్పంచులను సస్పెండ్ కూడా చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు బిల్లులు సక్రమంగా రాక తాజా మాజీ సర్పంచులు ఎంతో ఇబ్బందులకు గురయ్యారు.



# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఐటీ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారిని మర్యాదపూర్వకంగా



కలిసి మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ అసోసియేషన్( ఉపాధ్యక్షులు)తరఫున వారి సమస్యలను పరిష్కరించాలని మరియు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశామని మాజీ మంత్రివర్యులు తెలంగాణ స్టేట్ ఫస్ట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గుడిసెల రాజేశం గౌడ్ పేర్కొన్నారు

# రాజ్యాంగ రక్షణ మనందరి బాధ్యత హక్కులతో పాటు బాధ్యత నిర్వర్తించాలి

## సహజ హక్కుల తర్వాతే అన్ని హక్కులు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకల్లో మాడ భూషి శ్రీధర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాజ్యాంగ రక్షణ మన అందరి బాధ్యత అని, భారత రాజ్యాంగాన్ని రక్షిస్తేనే మన హక్కులకు రక్షణ ఉంటుందని జాతీయ సమాచార కమీషన్ రిటైర్డ్ కమిషనర్, జాతీయ విద్యావేత్త మాడభూషి శ్రీధర్ అన్నారు. జగిత్యాల జిల్లా చలిగల్ ప్రాంతంలోని శ్రీ లక్ష్మీ నరింహ ఫంక్షన్ హాల్ లో మంగళ వారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ మానవ హక్కుల మండలి (ఎన్.జి. వో) జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం అధ్యక్షతన ఈ వేడుకలు నిర్వహించారు. సంస్థ జాతీయ అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు తో పాటు మాడభూసి శ్రీధర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ మానవులకు సహజ హక్కులే ఎక్కువగా ఉంటాయన్నారు. రాజ్యాంగ బద్ధంగా చట్టపరమైన హక్కులు వచ్చాయని వివరించారు. హక్కులు అడిగితే వస్తాయి తప్పా మోనంగా ఉంటే ఏ హక్కు దరిచేరదు అని వివరించారు. మానవులలో ప్రశ్నించే తత్వం పెరుగాలని, జవాబు అడిగితేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. యావత్ ప్రపంచంలో హక్కులను అడిగి పొందే హక్కు కేవలం భారత దేశంలోనే ఉందని వివరించారు. అది కూడా భారత రాజ్యాంగ పరంగా వచ్చిందన్నారు. సంస్థ వ్యవస్థాపకులు, జాతీయ అధ్యక్షులు ఐల్నేని శ్రీనివాస్ రావు మాట్లాడుతూ సంస్థ ఏర్పాటు, నిర్మాణం, సంస్థ సేవలు, ఇప్పటివరకు సంస్థ అభివృద్ధి చెందిన తీరు, అనతికాలంలోనే సాధించిన విజయాలను వివరించారు. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలకు నేషనల్ హుమాన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్.జి.ఓ.) ను విస్తరించ నున్నట్లు ఆయన తెలిపారు. వాఖ్యతగా హరి శంకర్ వ్యవహరించారు. సభాధ్యక్షులు అయిన జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం మాట్లాడుతూ సంస్థ చేసిన సేవలు, సాధించిన విజయాలను వివరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి. లక్ష్మారెడ్డి, సీనియర్ న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ చట్టాలు హక్కులు, వాటిని సాధించే విధానాలను వివరించారు. సీనియర్ జర్నలిస్ట్, హక్కుల ఉద్యమ కారుడు చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హక్కుల కార్యకర్తగా ఎదిగి ప్రశించినప్పుడే మన చట్టపరమైన హక్కులను సాధించుకోగలమని తెలిపారు. శ్రీనివాస్ రావు స్థాపించిన ఈ సంస్థ జాతీయ స్థాయిలో ఎదిగి, హక్కుల సాధనలో, సమాజసేవలో అగ్రస్థానంలో నిలవాలని ఆకాక్షించారు. ఈ సంస్థ నిర్వాహకులు, తాను ఈ మధ్య కాలంలో సాధించిన విజయాలను వివరించారు. జగిత్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు డి.లక్ష్మా రెడ్డి, సీనియర్ న్యాయవాది బండ భాస్కర్ రెడ్డి, సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరమల్ల సందీప్, కార్యదర్శి నాగరాజు, సేర్ప్ ఎ.ఓ. శ్రీనివాస రావు, లంక దాసరి శ్రీనివాస్, రమేష్, అస్ఫర్ ఖాన్, గౌరిషెట్టి చంద్ర శేఖర్, హరిశంకర్, అప్పం చిన్నారెడ్డి, కొక్కుల ప్రభాకర్, ప్రశాంత్ రావు, కాసారాపు శంకర్ గౌడ్, డా. నక్క రాజు, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ కు ఘన సన్మానం

బోయినిపల్లి, ప్రభాత వార్త:



యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొడగాని వెంకటేష్ కు కాంగ్రెస్ నాయకులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వినోద్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా నాయకులు, ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టు సరికాదు

బోయినిపల్లి, ప్రభాత వార్త:



మంగళవారం హైదరాబాద్ లో తల పెట్టిన ఆశ వర్కర్ల ధర్నా పిలుపులో భాగంగా సిఐటియు జిల్లా నాయకుడు గురిజాల శ్రీధర్, బోయినిపల్లి మండల ఆశా వర్కర్లను ఎమర్జెన్సీ తలపించేలా ఉదయం 4 గంటల ప్రాంతంలో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం సరికాదని వారు అన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఆశ వర్కర్ల హక్కుల సాధనకై, వారి సమస్యలు నెరవేర్చాలని, సిఐటియు నిలబడగా నిరసన తెలియజేసే హక్కును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కాల రాస్తూ మాది ప్రజా పాలన చెప్పుకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు ముందస్తు అరెస్టులతో నిర్బంధించిందని అన్నారు. ఆశా వర్కర్ల సమస్యలు, వారి డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి గత ప్రభుత్వం మాదిరిగానే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజులలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని ఈ సందర్భంగా కార్మిక వర్గాల తరపున, సిఐటియు జిల్లా నాయకుడు గురిజాల శ్రీధర్, ఆశ వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు నాయకుడు గురిజాల శ్రీధర్, ఆశ వర్కర్లు చంద్రకళ, లత, అనిత, సరళ, శాంత, గంగా, కల్పన, హిమబిందు, అరుణ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

మాడుగులపల్లి డిసెంబర్ 10 ప్రభాత వార్త :

డిసెంబర్ 10 తారీఖున, చలో హైదరాబాద్, అసెంబ్లీ ముట్టడి కార్యాక్రమానికి, రాష్ట్ర వ్యాప్తంగా ఆశ కార్యకర్తలు, చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడున్నట్లు, వారికి, జీతాల పెంపు కై, ఉద్యోగ భద్రత, వంటి అంశాలపై పిలుపు నివ్వగా, అందులో భాగంగా, మంగళవారం ఉదయం, మాడుగులపల్లి,మండలంలోని ఆశ కార్యకర్తలైన, బొంగరాల కవిత, నకిరేకంటి రజిత, కేసాని జయమ్మ, బొడ్డుపల్లి మంగమ్మ, బొంగరాల సుజాత, చంద్రకళ, సరివి సుజాత మొదలగు ఆశ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ చేసినట్లు మాడుగులపల్లి ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు.

### నేటి నుంచి పది రోజులపాటు ఇందిరమ్మ ఇళ్ల సర్వే

ఖమ్మం కార్పొరేషన్ డిసెంబర్ 10 ప్రభాత వార్త:

ఇందిరమ్మ ఇండ్ల పది రోజు ల పాటు ఇంటింటికి రావడం జరుగుతుంది,కావున డివిజన్ లోని ప్రజలందరూ అధికారులు అడిగిన పత్రాలు ఇంటి డాక్యుమెంట్స్ గాని, ఇంటి పట్టా గాని, ఇంటి నెంబర్ గాని,ఇంటి పన్ను కట్టిన రసీదు గానీ మరియు ఆధార్ కార్డు రెడీగా దగ్గర ఉంచుకొని ఇంటికి వచ్చిన అధికారులకు చూపించాలని 19వ డివిజన్ సిపిఐ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ అన్నారు..

## గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని 20 గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో మంగళవారం ఎంపీడీవో భీమేష్ అధ్యక్షతన నిర్వహించారు. 20 గ్రామాలలో వచ్చిన నివేదికల ప్రకారం మండలం మొత్తం రికవరీ 1,57,184 రూపాయలు రావడం జరిగిందని, ఈ రికవరీ మొత్తం ఆయా సిబ్బంది నుండి రికవరీ చేయడం జరుగుతుందని డిఆర్డిఓ పిడి శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ పిడి కృష్ణ, విజిలెన్స్ ఆఫీసర్ వేంకటేశ్వర రెడ్డి, క్యూసి శ్రీనివాస్, అంబర్స్ పర్సన్ ఆడెపు లక్ష్మి నారాయణ, ఎస్ఆర్పి సుశీల, ఇంచార్జి ఎపీఓ లక్ష్మణ్, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నెబ్ లైజర్ మిషన్ అందజేత

కమలాపూర్, ప్రభాత వార్త:



రాష్ట్రంలో వాతావరణ మార్పు చలి తీవ్రత వల్ల రెండు సంవత్సరాల పిల్లలకు, 65 ఏళ్ల దాటిన వృద్ధులకు జ్వరాలు, శ్వాస కోశ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన హన్మకొండ జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి బండి వినయ్ సాగర్ కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి సుమారు 8 వేల విలువ గల నెబ్ లైజర్ మిషన్ ను ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నరేష్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల బీజేపీ నాయకులు జూపాక అనిల్, గుడికందుల మధు పాల్గొన్నారు.

## మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు ప్రారంభం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని బాలుర జడ్పీహెచ్ఎస్ పాఠశాల మైదానంలో మంగళవారం మండల స్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలు ప్రారంభమయ్యాయి. మంగళవారం నుండి డిసెంబర్ 12 వరకు క్రీడోత్సవాలు నిర్వహించబడతాయి. ఈ సీఎం కప్ లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, యోగ, ఫుట్ బాల్, పిలిడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రీడలు పురుషులు, మహిళలు, బాలురు, బాలికలకు వేరువేరుగా నిర్వహిస్తున్నారు. ఈ క్రీడలు మండల ఎస్జిఎఫ్ సెక్రటరీ శీలత ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. డిసెంబర్ 10న మంగళవారం ఖోఖో, కబడ్డీ, డిసెంబర్ 11న అథ్లెటిక్స్, వాలీబాల్, డిసెంబర్ 12న ఫుట్ బాల్, యోగ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట తహశీల్దార్ రమేష్ బాబు, ఎంపీడీవో భీమేష్, మున్సిపల్ కమీషనర్ ఎండి. ఆయాజ్, ఎంఈఓ హేమలత, బాయ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు నల్లగొండ సదానందం, పీడీలు, పిఈటి లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల ముందస్తు అరెస్ట్

:మాడుగులపల్లి డిసెంబర్ 10 ప్రభాత వార్త :

డిసెంబర్ 10 తారీఖున, చలో హైదరాబాద్, అసెంబ్లీ ముట్టడి కార్యాక్రమానికి, రాష్ట్ర వ్యాప్తంగా ఆశ కార్యకర్తలు, చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడున్నట్లు, వారికి, జీతాల పెంపు కై, ఉద్యోగ భద్రత, వంటి అంశాలపై పిలుపు నివ్వగా, అందులో భాగంగా, మంగళవారం ఉదయం, మాడుగులపల్లి,మండలంలోని ఆశ కార్యకర్తలైన, బొంగరాల కవిత, నకిరేకంటి రజిత, కేసాని జయమ్మ, బొడ్డుపల్లి మంగమ్మ, బొంగరాల సుజాత, చంద్రకళ, సరివి సుజాత మొదలగు ఆశ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ చేసినట్లు మాడుగులపల్లి ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు.

## 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం డంపును బ్లూ కోట్ సిబ్బంది గమనించి, రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వగా పౌర సరఫరా అధికారులు, పోలీసులు రేషన్ బియ్యం ఉన్నచోటికి చేరుకోగానే రేషన్ బియ్యంకు సంబంధించిన వ్యక్తులు అక్కడి నుండి పరారయ్యారు. గత కొంత కాలం నుండి ఈ రేషన్ బియ్యం దందా ఈ ప్రాంతం నుండి కొనసాగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారుల కనుసన్నల్లో ఈ రేషన్ బియ్యం దందా కొనసాగుతోందని సమాచారం.

## క్రీడలతో మానసిక ఉల్లాసం - చైర్ పర్సన్ గందె రాధిక

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



విద్యార్థులు, యువతి, యువకులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, దీనివల్ల మానసిక వికాసం, శారీరక ఎదుగుదల లభిస్తుందని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో సిఎం కప్ హుజురాబాద్ మండల స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. క్రీడలు నాయకత్వ లక్షణాన్ని సైతం పెంచుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ తహశీల్దార్ కనకయ్య, కమీషనర్ సమ్మయ్య, ఎంఈఓ భూపతి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, తిరుమల, ఎస్జిఎఫ్ కన్వీనర్ సొల్లు సారయ్య, భాగ్యలక్ష్మి, అనిల్ కుమార్, రాములు, ప్రవీణ్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఐటీడీఏ పిఓ

-విద్యార్థులకు క్రీడల కిట్లను పంపిణీ

అళ్లపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మర్కోడు ఆశ్రమ పాఠశాలల్లో ఐటీడీఏ పీఓ. బి రాహుల్ మంగళవారం సందర్శించారు . ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులు విద్యార్థులతో మాట్లాడుతూ ఈ పాఠశాల నుండి క్రీడల పట్ల విద్యార్థులకు ఎక్కువ ఉత్సాహంగా ఉండటంతో ముఖ్యంగా హాకీ క్రీడలలో ఈ పాఠశాల రాష్ట్రస్థాయికి వెళ్లి ఆడడంతో ప్రత్యేకంగా విద్యార్థులకు భవిష్యత్తులో విద్యార్థులు ఇంకా ముందుకు వెళ్లాలని ఒక చదువులోనే కాకుండా క్రీడల పోటీలలో రాణించాలని ప్రత్యేక దృష్టితో ఈ పాఠశాలలోనే ఈ ఆటలకు సంబంధించిన విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేస్తున్నామని వారన్నారు. ఇదే కాకుండా విద్యార్థులు తో మమేకమై పాఠశాలలో ఉన్న వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మేను పరిస్థితులను కూడా అడిగి తెలుసుకున్నారు. ఇప్పుడున్న పరిస్థితులు విద్యార్థులకు సదుపువరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని ఉపాధ్యాయుల పరిస్థితులను గురించి పాఠశాల పరిస్థితుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఈ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో హాకీ ఆడటంతో మాకు చాలా ఆనందకరంగా ఉన్నదని అందుకనే మీకు ప్రత్యేకంగా మీరు క్రీడలు ఆడటానికి కిట్లు పంపిణీ చేస్తున్నామని వారు అన్నారు కార్యక్రమంలో డిడి మన్నెమ్మ స్పోర్ట్స్ ఉపాధ్యాయులు గోపాలరావు ఏటిడిఒ రాధమ్మ ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు